ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు
బుధవారం 23 అక్టోబరు 2024 | 5





ఆక్టోపస్ మాక్‌డ్రిల్

మామిడికుదురు, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): నగరం ఓఎన్జీసీ జీసీఎస్ వద్ద మంగళవారం నిర్వహించిన ఆక్టోపస్ కమెండోల మాక్‌డ్రిల్ ఆసక్తికరంగా సాగింది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో జీసీఎస్‌లో నలుగురు ఉగ్రవాదులు ప్రవేశించి ఓఎన్జీసీకి చెందిన ఉద్యోగిని బంధించడంతో అధికారులు కలవరపాటుకు గురయ్యారు. తోటి ఉద్యోగి ఈ విషయాన్ని పై అధికారులకు తెలియజేయడంతో వారు ఆక్టోపస్ అధికారులను సంప్రదించారు. ఒక్కసారిగా 40 మంది ఆక్టోపస్ కమెండోలు జీసీఎస్ చుట్టూ మోహరించి వివిధ మార్గాల ద్వారా అత్యాధునిక ఆయుధాలతో లోపలికి ప్రవేశించారు. సుమారు నాలుగు గంటలు తర్వాత నలుగురు ఉగ్రవాదులను బంధించి ఓఎన్జీసీ ఉద్యోగిని విడిపించారు.. అయితే అప్పటి వరకు ఏం జరుగుతుందో తెలియని స్థానికులు ఆ తర్వాత ఇదంతా మాక్‌డ్రిల్‌లో భాగమని తెలుసుకుని ఊపిరి పీల్చుకున్నారు. ఆక్టోపస్ ఎస్పీ ఎం.నాగేంద్ర మాట్లాడుతూ దళాల సన్నద్ధతను సమీక్షించేందుకు ఇలాంటి మాక్‌డ్రిల్‌ను నిర్వహిస్తామన్నారు. మాక్‌డ్రిల్‌లో ఓఎన్జీసీ అధికారులు, స్థానిక పోలీసులు, ఎస్పీఎఫ్ దళాలు, ఆక్టోపస్ జాగిలాలు పాల్గొన్నాయని చెప్పారు.



మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న బృందాలు

వైభవంగా..



వాడపల్లిలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

వార్త..6లో


యాగశాలలో హోమం నిర్వహిస్తున్న ఉపకమిషనరు చక్రధరరావు దంపతులు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు

ఇసుక బంగారమైంది..



- జిల్లాలో ఇంకా తెరుచుకోని ఇసుక ర్యాంపులు
- బ్లాక్ మార్కెట్‌లో ఆకాశాన్నంటుతున్న ధర
- కుదేలైన నిర్మాణ రంగం
- భవన నిర్మాణ కూలీలకు ఉపాధి కరువు



వేములపల్లిలో ఇసుక లేక నిలిచిపోయిన నిర్మాణాలు

● మండపేట (ఆంధ్రజ్యోతి):

ఇసుక బంగారమైంది..బంగారమైనా డబ్బు పెడితే దొరుకుతుంది కానీ ఇసుక లభ్యం కావడం లేదని భవన నిర్మాణదారులు చెబుతున్నారు. గోదావరిలో సహజ సిద్ధంగా లభ్యం అయ్యే ఇసుకను ఉచితంగా ఇస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. కానీ నేటి వరకు అది సాధ్యం కాలేదు. వరుస తుఫాన్లతో గోదావరికి వరదలు రావడంతో పరివాహక ప్రాంతాలన్నీ నీటితో నిండిపోయాయి. దీంతో ఇసుక లభ్యత అనే ఊసేలేకుండా పోయింది. ఎన్నికల ముందు నుంచి ఇసుక కొరత తీవ్రంగా ఉంది. ముఖ్యంగా గత ఆరు నెలల నుంచి ఇసుక లేకపోవడంతో జిల్లాలో భవన నిర్మాణ రంగం కుదేలైంది. కార్మికులు వీధిన పడ్డారు.



కోరుమిల్లిలో ఇసుక నిల్వలు లేని దృశ్యం

గోదావరి వరదలు తగ్గుముఖం పట్టడం ఇసుక ర్యాంపులు తెరిచేందుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వటంతో ర్యాంపుల్లో బాటలు వేసి ఇసుకను తీసి కొరతను తీర్చేందుకు సమాయత్తం అవుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా తీవ్రంగా ఇసుక కొరత

గోదావరి చెంతనే ఉన్నప్పటికీ గుప్పెడు ఇసుక లభ్యం కావటం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇసుక లభ్యం కాకపోవడంతో నిర్మాణాలన్నీ ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికల ముందు స్టాక్ పాయింట్లలో ఉన్న ఇసుక నిల్వలు ఎన్నికల తర్వాత తరిగిపోయాయి తప్ప ఇసుక కొరత తీరలేదు. ఇప్పటికే ప్రభుత్వ పనులతో పాటు ప్రైవేటు భవనాలు సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. నాడు-నేడు పనులతో పాటు గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో కాలనీల పనులు నిలిచిపోయాయి. గోదావరి వరదల కారణంగా ర్యాంపులు మూతపడటం ఉన్న ఇసుక నిల్వలు తరిగిపోవటం వల్ల గుప్పెడు ఇసుక కూడా ర్యాంపుల్లో కానీ స్టాక్ పాయింట్‌లలో కానీ లేకుండా పోయింది. ఎన్నికల ముందు ఏటిగట్లు, కొబ్బరితోటలు, రహదారుల పక్కన దర్శనమిచ్చిన ఇసుక ఇప్పుడు ఇసుమంతైనా కనిపించడం లేదు. ప్రస్తుతం ఇసుక ర్యాంపులు తెరుచుకుంటే తప్ప నిర్మాణ రంగంపై ఆధారపడ్డ వ్యాపారులకు కానీ కార్మికులకు కానీ మంచి రోజులు రావు. ముఖ్యంగా కోనసీమ జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో కూడా ఇసుక కొరత తీవ్రంగా ఉంది. మండపేట నియోజకవర్గ పరిధిలో గల కపిలేశ్వరపురం మండలంలో కపిలేశ్వరపురం, తాతపూడి, కోరుమిల్లి లంక గ్రామాల్లో ఇసుక ర్యాంపులు మూతపడ్డాయి. అలాగే రామచంద్రపురం, ముమ్మిడివరం, అమలాపురం, కొత్తపేట, రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాలు గోదావరి చెంతనే ఉన్నాయి.

కుదేలైన నిర్మాణ రంగం

మార్కెట్‌లో ఇసుక రెండు యూనిట్ల లారీ ధర గతంలో రూ.8000 ఉండగా నేడు అదే లారీ ఇసుక బ్లాక్‌లో రూ.18000కి చేరింది. ఇక ఐదు యూనిట్ల ఇసుక లారీ ధర గతంలో రూ.14000 ఉండగా ఇప్పుడు అదే ఇసుక లారీ ధర రూ.36000కి చేరింది. ఇలా బ్లాక్‌లో ఇసుక దందా నడుస్తోంది. నిర్మాణ రంగంపై ఆధారపడిన తాపీమేస్త్రీలు, ప్లంబర్ పనిచేసేవాళ్లు, ఎలక్ట్రికల్ వర్కర్లు, పెయింటర్‌లు, కార్పెంటర్లు, ఇటుక బట్టీ నిర్వాహకులు, కూలీలు, సిమెంట్ ఇనుము వ్యాపారులు. కంకర వ్యాపారులు, సామిల్లుల నిర్వాహకులు ఇసుకపైనే వాళ్ల వ్యాపారాలు, ఉపాధి ఆధారపడి ఉంది. ఇసుక ర్యాంపులు తెరుచుకుని నిర్మాణ రంగం ఊపందుకుంటే భవన నిర్మాణంపై ఆధారపడ్డ అనేక కుటుంబాలకు ఉపాధి దొరుకుతుంది. ఇసుక ర్యాంపులు తెరిచేందుకు సత్వర చర్యలు తీసుకుని కార్మికుల కష్టాలను తీర్చటంతో పాటు ఉచిత ఇసుకపై సరళతరమైన విధానాలను పెట్టి సామాన్యులకు అందుబాటులోకి ఇసుక వచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



గృహనిర్మాణ సామగ్రి తయారు చేసే కేంద్రంలో నిలిచిన కార్యకలాపాలు

కష్టాలు ఊపిరిసల్పనీయలేదు



- చుట్టుముట్టిన ఆరోగ్య సమస్యలు
- వెంటాడిన ఆర్థిక ఇబ్బందులు
- అంబాజీపేటలో దంపతుల ఆత్మహత్య

వార్త.. మెయిన్‌లో

బాధలు భరించలేక చావును వెతుక్కుంటూ..

2013లో కొడుకు, కోడలు, మనుమలు

ఇప్పుడు వృద్ధ దంపతులు.. 7లో

ఆ కుటుంబాన్ని వెంటాడిన కష్టాలు

మరణంలోనూ... ఒక్కటిగానే... 7లో

భర్త మరణించిన రెండు గంటల్లోనే భార్య మృతి... ఇంద్రపాలెంలో విషాదం

ఉత్పత్తులకు మెరుగైన ధర పొందేలా రైతులకు

అవగాహన కల్పించాలి

జిల్లా కొనుగోలు కమిటీ సమావేశంలో కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తున్న రైతులు తమ ఉత్పత్తులకు లాభసాటి ధర పొందేలా జిల్లా కొనుగోలు కమిటీ అవగాహన పెంపొందించాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సూచించారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లాస్థాయి కొనుగోలు కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో సేకరణలో నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యానికి మద్దతు ధర కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తొలుత కోతలు పూర్తయ్యే మండపేట, ఆలమూరు మండలాల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు తమకు



మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్

ఇష్టమైన మిల్లర్లకు ధాన్యాన్ని సరఫరా చేయవచ్చునని చెప్పారు. రెవెన్యూ సిబ్బందిని మిల్లుల వద్ద కస్టోడియన్‌గాను, సచివాలయ సిబ్బందిని జీపీఎస్ ట్రాకింగ్ మోనటరింగ్ కోసం నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సిబ్బందిని నియమించుకుని డివిజన్, మండల స్థాయిలో శిక్షణ ఇవ్వాల్సిందిగా సూచించారు. ధాన్యం కొనుగోలులో ఏర్పడే సమస్యలను పరిష్కరించేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుతో పాటు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. గోనె సంచెలు, హమాలీలను, రవాణా వాహనాలను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు. వీటిని రైతులు సమకూర్చుకుంటే అందుకు సంబంధించిన ఖర్చును నేరుగా రైతు ఖాతాలో జమ చేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, ఆర్డీవోలు, తహసీల్దారు, జిల్లా కోఆపరేటింగ్ అధికారులు, వ్యవసాయశాఖధికారులు, గ్రీన్ పర్చేజింగ్ అధికారులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్ల అసోసియేషన్లతో సమావేశం

కలెక్టరేట్‌లో జిల్లాలో ఉన్న రెండు రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమై ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షించారు. ఎఫ్‌సీఐ లెవీ సేకరణలో ఉన్న సమస్యలు, గోదాములు, గోనె సంచుల లభ్యత వంటి సమస్యలను జిల్లా యూనిట్‌గా తీసుకుని పరిష్కరించనున్నట్లు చెప్పారు. రైస్‌మిల్లు బాయిల్ రైస్ మిల్లర్లకు విడివిడిగా లక్ష్యాలను నిర్ణయించాలని కలెక్టర్ సూచించారు. సీఎంఆర్ జనరేట్ లెవీ అంశాలలో ఉత్పన్నమవుతున్న సమస్యలను పరిష్కరించాలని, రైసు మిల్లర్లు సూచించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తానని కలెక్టర్ తెలిపారు. రైతులు మిల్లర్లతో కమిటీని ఏర్పాటు చేసి పారదర్శకంగా కొనుగోలు చేస్తామన్నారు. రైస్ మిల్లర్లను బ్యాంక్ గ్యారెంటీర్లను ఈ నెలఖారులోపు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ నిషాంతి కోరారు. మిల్లు వద్ద వాహనాలు నిలిచిపోతే ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ ద్వారా తెలుస్తుందని అటువంటి జాప్యాలను లేకుండా చూడాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే రైస్ మిల్లర్లను బ్లాక్‌లిస్టులో పెట్టడంతో పాటు ఫైన్‌లు విధించనున్నట్లు చెప్పారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, సివిల్ సప్లై డీఎం సరస్వతి, డీఎస్వో ఉదయ్‌భాస్కర్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సీహెచ్‌వీవీ చౌదరి, వి.లక్ష్మీనారాయణ, దుర్గారావు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

83 నీటి సంఘాలకు ఎన్నికలు

అమలాపురం టౌన్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): జిల్లాలో 83 నీటి వినియోగదారుల సంఘాలకు 40 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదలైనట్లు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. జిల్లాలో 82 మేజర్, ఒక మైనర్ నీటి వినియోగదారుల సంఘాలు ఉన్నాయి. జిల్లాలో 14 డిస్ట్రిబ్యూటరీ సంఘాలు ఉండగా వీటిలో 9 సెంట్రల్ డెల్టాకు సంబంధించి ఉన్నాయని దానికి అనుసంధానంగా 56 నీటి వినియోగదారుల సంఘాలు ఉన్నాయన్నారు. తూర్పుడెల్టాకు సంబంధించి 5 డిస్ట్రిబ్యూటరీ సంఘాలు, 27 నీటి వినియోగదారుల సంఘాల పరిధిలో ఉన్నాయన్నారు. సెంట్రల్ డెల్టాలో ఉన్న డిస్ట్రిబ్యూటరీ సంఘాలకు సంబంధించి ప్రాజెక్టు కమిటీకి ఎన్నికలు జరుగుతాయన్నారు. ప్రాదేశిక నియోజకవర్గాలను ఈ నెల 31న ప్రచురించి 1, 2 తేదీల్లో అభ్యంతరాలు స్వీకరించి 3న తుది నిర్ణయం తీసుకోవాలన్నారు. నవంబరు 6 నుంచి 10 వరకు భూయజమానుల ఓటర్‌జాబితా తయారు చేయాలన్నారు. నీటి వినియోగదారుల సంఘాలకు నవంబరు 21 నుంచి 23 వరకు ఎన్నికలు జరుగుతాయన్నారు.





ఐదు వేల ఏళ్లు జీవించే
మహావృక్షం

- ఏనుగుపాదాల చెట్టుగా నానుడి
- ఆఫ్రికా నుంచి తెచ్చిన వర్తకులు
- పరిరక్షిస్తున్న నగర కార్పొరేషన్

అడన్సొనియా డిజిటేటా మహావృక్షం




ఏ చెట్టు అయినా జీవితకాలం వందల ఏళ్లు ఉంటుందని తెలిసిందే. కానీ ఐదు వేల సంవత్సరాలు జీవించే వృక్షం ఒకటి ఉందని చాలామందికి తెలియకపోవచ్చు. ఈ మహావృక్షం గత 300 ఏళ్లకు పైబడి రాజమహేంద్రవరంలోనే పరిరక్షింపబడడం విశేషం. ఈ మహావృక్షం ఎన్నో తరాలను చూస్తూ బతికేస్తోంది. అనేక ప్రకృతి వైపరీత్యాలనూ తట్టుకుని నిలబడింది. రాజులకాలం రాచరికాన్ని, బ్రిటీష్ పాలకుల నియంతృత్వాన్ని, స్వదేశీ పాలకుల ఆదరణను ఈ మహావృక్షం చవిచూస్తూనే ఉంది. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో పాత ప్రవేశ ద్వారం పక్కనే ఈ వృక్షం దర్శనమిస్తుంది. ఇది బూరుగు జాతికి చెందిన అడన్సొనియాడిజిటేటా అనే పేరుగల మహావృక్షం. దీన్ని మన దేశంలో బ్రహ్మఆమిక గోరక్ ఇమ్లి, మంకిబ్రెడిట్రీ అని కూడా పిలుస్తారు. ఆఫ్రికా దేశానికి చెందిన ఈ మహావృక్షాన్ని నవాబుల కాలంలో వర్తకులు రాజమహేంద్రవరానికి తీసుకువచ్చి ప్రస్తుతం నగరపాలక సంస్థ ఉన్న కార్యాలయం ప్రాంతం (నాటి కోటగుమ్మం వెలుపల) నాటారు. 300 ఏళ్ల పైబడి వయస్సు ఈ వృక్షానికి ఉంటుంది. ఈ వృక్షం ఐదు వేల సంవత్సరాలు జీవిస్తుందని వృక్ష శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇక్కడ ఉన్న ఈ వృక్షాన్ని 2008 వరకు రాజమహేంద్రవరంలో దీన్ని చూసిన వారంతా మామూలు బూరుగు జాతిచెట్టుగానే అనుకున్నారు. కానీ అప్పటి నగరపాలక సంస్థ కమిషనర్ రాజేంద్రప్రసాద్ ప్రకృతి ప్రేమికుడు కావడంతో ఈ చెట్టును పరిశీలించి దీన్ని జాతిని గుర్తించారు. వెంటనే ఒక శిలాఫలకాన్ని అక్కడ పెట్టించి దానిపై విశిష్ఠత, చరిత్రను లిఖించారు. చెట్టు చుట్టూ సిమెంట్ కాంపౌండ్‌ను కట్టించారు. అప్పటికిగాని ఈ చెట్టు ప్రాధాన్యత బహిర్గతం కాలేదు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలోని అడన్సొనియాడిజిటేటా చెట్టును ప్రజలు ఏనుగు పాదాల చెట్టుగా పిలుస్తున్నారు. ఈ చెట్టు గురించి ప్రజలకు తెలియకపోవడంతో దాని కాండం, మొదలు ఆకారం ఏనుగును, వాటి కాళ్లను తలపించేలా ఉండడంతో దీన్ని ఏనుగుపాదాల చెట్టుగా పిలవడం ప్రారంభించారు. సాధారణంగా ఏ చెట్టు కాండం చుట్టు కొలత పెద్దగా అంటే 6 మీటర్లు ఉంటుంది. కానీ ఈ మహావృక్షం చుట్టు కొలత 15 నుంచి 20 మీటర్ల వరకు ఉంది. చెట్టు మొదలకు వెళితే దాని ఆకారం చూస్తేనే ఏనుగు నిలబడినట్టు కనిపిస్తుంది. రాజుల కాలంలో ఈ వృక్షాల కాండంలో తొరలు తొలిచి అందులో శత్రువుల కంటపడకుండా తలదాచుకునే సంఘటనలు కూడా జరిగాయని చెబుతుంటారు. ఈ వృక్షం మే నుంచి ఆగస్టు వరకు పూత పూస్తుంది. ఏప్రిల్ నాటికి కాయలు కాసి పక్వానికి వస్తాయి. చిన్న కొబ్బరికాయ పరిమాణంలో కాయలు ఉంటాయి. ఈ కాయలో తెల్లటి సుద్దలా పప్పు ఉంటుంది. ఇది పూర్తిగా పుల్లగా ఉంటుంది. ఈ పప్పుతో ఆఫ్రికా దేశాల్లో షర్బత్‌లు చేసుకుని తాగుతారట. ఇక్కడ మాత్రం వాటిని చెట్టుకే వదిలేస్తారు. కానీ ఈ చెట్టు బెరడుతో చేసిన కషాయం మలేరియాను కంట్రోల్ చేస్తుందని, షరబత్‌తో బంక విరోచనాలు తగ్గుతాయని కొందరు పెద్దలు చెబుతున్నారు. అయితే తర్వాత కాలంలో ఈ చెట్టు మరికొన్ని చోట్ల కూడా ఉందని కడియం నర్సరీల యజమాని ఒకరు చెప్పారు. ఏనుగుపాదాల చెట్టుగాను, కల్పవృక్షంగాను పిలుస్తారని తెలిపారు. అయితే రాజమహేంద్రవరంలోని చెట్టు మాత్రం పురాతనమైందని, అనేక తుఫాన్లను తట్టుకుని నిలబడి ఉండడం విశేషమని 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు.

కార్పొరేషన్ పరిరక్షణ

అరుదైన జాతి వృక్షంగా ఉన్న అడన్సొనియా డిజిటేటా మహావృక్షాన్ని రాజమహేంద్రవరంలో బ్రిటీష్ పాలకుల నుంచి నేటి పాలకుల వరకు కాపాడుకుంటూ వచ్చారు. నాటి బ్రిటీష్ గవర్నర్ నివాసంగా ఉన్న ప్రస్తుత నగరపాలక సంస్థ కార్యాలయం పాత కట్టడం ఎదురుగా ఈ వృక్షం ఉంటుంది. రాజమహేంద్రవరంలో నవాబులు పాలించిన కాలంలో ముస్లిం వర్తకులు నాటిన ఈ వృక్షాన్ని నాటి బ్రిటీష్ పాలకులు, తర్వాత మన పాలకులు ఈ వృక్షాన్ని సంరక్షిస్తూ వచ్చారు. ఇప్పుడు నగర పాలక సంస్థ అధికారులు ఈ వృక్షాన్ని పరిరక్షిస్తూ వస్తున్నారు. ఈ వృక్షం ఐదు వేల ఏళ్ల జీవనం సాగిస్తుందనడానికి నిత్యయవ్వనం అన్నట్టుగా ఈ చెట్టు కనిపించడమే నిదర్శనం.

- ఆంధ్రజ్యోతి, రాజమహేంద్రవరం సిటీ





పైండావారి సత్రంలో సీలింగు ఫ్యాను.. పక్కన తయారీ లేబుల్

80 ఏళ్లుగా తిరుగుతూనే ఉంది..

పైండావారి సత్రంలో సీలింగు ఫ్యాను.. ఇప్పటిదాకా రిపేరు అనేదే లేదు

రామచంద్రపురం మండలం ద్రాక్షారామలోని పైండా వెంకన్న రామకృష్ణయ్య సత్రంలో అడుగుపెడితే హాలులో ఉన్న పెద్ద పెద్ద రెక్కలతో భారీ సైజులో పెద్ద ఆకారంలో సీలింగు ఫ్యాను ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తుంది. ప్రస్తుతం వాడుకలో ఉన్న స్మార్ట్ ఫ్యాన్లకు కాస్త భిన్నంగా ఉంటుంది. ఫ్యాను ప్రత్యేకత ఏమిటంటే ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 80 ఏళ్లకుపైబడి ఈ సీలింగు ఫ్యాను తిరుగుతూనే ఉంది. ఇప్పటివరకు రిపేరు లేదు. రెండుసార్లు రంగులు వేశారంతే.. ఫ్యాను స్విచ్ వేస్తే హాలులో ఉన్న వారిపై గాలి వెదజల్లుతూ ఉంటుంది. పైండా వెంకన్న రామకృష్ణయ్య సత్రాన్ని 1826లో బంగాళా పెంకుటిల్లులో స్థాపించారు. ద్రాక్షారామ భీమేశ్వరాలయానికి వచ్చే యాత్రికులకు రోజుకు ఎకరం పొలం పంటతో అన్నదానం చేయాలనే సంకల్పంతో 360 ఎకరాలు భూమిని సత్రంపేరిట రాసి పైండా వంశీకులు సత్రం స్థాపన చేశారు. తదుపరి కాలంలో 1940లో సత్రం భవన నిర్మాణం చేశారు. హాలులో జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు చెందిన సీలింగు ఫ్యాను వేశారు. బ్రాండ్ పేరు ఎవరెస్ట్. 'సీలింగు ఫ్యాను 1940లో తయారుచేశారు. అప్పటి నుంచి సీలింగ్ ఫ్యాను తిరుగుతూనే ఉంది. ఈ ఫ్యాను నాటి వస్తువుల నాణ్యత, మన్నికకు ఓ సాక్ష్యం. **- ఆంధ్రజ్యోతి, ద్రాక్షారామ**



వాడపల్లి వేంకటేశ్వరస్వామి వసంత మండపంలో ఉత్సవ మూర్తులకు అభిషేకం చేస్తున్న వేద పండితులు



స్వామివారి మూలవిరాట్‌కు బంగారు పుష్పాలతో పూజలు చేసిన దృశ్యం



వసంత మండపంలో బ్రహ్మోత్సవ పూజలు చేస్తున్న దృశ్యం

శ్రీనివాసా గోవిందా..

- వైభవంగా రెండో రోజు బ్రహ్మోత్సవాలు
- కోదండరామ అలంకరణలో శ్రీవారు
- ఆకట్టుకున్న స్వామివారి అష్టదళపాదపద్మారాధన
- సరస్వతీ అలంకరణతో శ్రీవారి హంసవాహన సేవ

ఆత్రేయపురం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం రెండో రోజు ఘనంగా జరిపారు. స్వామివారిని స్వర్ణశోభితుడ్ని చేసి నెమలి పింఛాలతో అలంకరించారు. పరిమళ పుష్పాలతో అలంకరించిన వసంత మండపంలో శ్రీవారు కొలువుతీరారు. ఖండవిల్లి రాజేశ్వరవరప్రసాదాచార్యుల బ్రహ్మత్వంలో వేదపండితులు, అర్చకులు విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనము, సప్త కలశారాధన మహా స్నపనము, వసంతోత్సవం నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్‌కు 108 బంగారు పుష్పాలతో అష్టదళ పాదపద్మారాధన కన్నుల పండుగ నిర్వహించారు. యాగశాలలో ప్రధాన హోమాలు, వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య జరిపారు. ఆలయ ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు, కనకదుర్గాదేవి దంపతులు బ్రహ్మోత్సవంలో పాల్గొన్నారు. సాయంత్రం హనుమత్ మూలమంత్ర హవనము, అష్టోత్తర కలశారాధన, వేదఘోష, మంగళ వాయిద్యాల మధ్య వైభవంగా నిర్వహించారు. హనుమత్ వేషధారణ, కేరళ వాయిద్యాలు, హనుమత్ వేషధారణ, తెలంగాణ తీన్‌మార్ వంటి పలు ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. విద్యుత్‌దీపాలు, పుష్పాలంకరణ, వేదఘోష, భక్తుల గోవిందనామాలు, సాంస్కృతిక ప్రదర్శనల మధ్య వాడపల్లి మారుమోగింది. అనంతరం రాత్రి సరస్వతి అలంకరణతో శ్రీవారు హంసవాహనంపై ఆశీనులయ్యారు. బాణసంచా కాల్పులతో పాటు భక్తుల హరి నామస్మరణ మధ్య తిరువీధుల్లో స్వామివారు విహరించి అభయహస్తం అందించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, లక్ష్మీమంగతాయారు దంపతులు, ముదునూరి వెంకట్రాజు, సత్యశ్రావణి దంపతులు, కాయల జగన్నాధం, మంగాదేవి దంపతులు పాల్గొన్నారు.

నేడు వాడపల్లిలో..

బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు బుధవారం సుప్రభాతసేవ, అష్టోత్తర శత కలశాభిషేకం, వేంకటేశ్వర హోమం, కోదండరామ అలంకరణలో శ్రీవారి హనుమత్ వాహన సేవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



సరస్వతీ అలంకరణతో హంస వాహనంపై విహరిస్తున్న శ్రీవారు

ఆటో డ్రైవర్‌కు ఎస్పీ సన్మానం

ఇద్దరు విద్యార్థినుల కాపాడినందుకు అభినందన

దేవరపల్లి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): దేవరపల్లి గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ ఇద్దరు ప్రాణాలను కాపాడిన నేపథ్యంలో మంగళవారం తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ సన్మానించారు. దేవరపల్లి గ్రామానికి చెందిన డేగల కోటేశ్వరరావు(కోటి) ఈనెల 19న రాజమహేంద్రవరం వెళుతుండగా ఇద్దరు ఆడపిల్లలు గోదావరి వంతెనపై నుంచి దూకడానికి యత్నించారు. దీంతో వాళ్ళను అడ్డుకుని ఆటోలో దేవరపల్లి తీసుకువచ్చి పోలీసులకు అప్పగించారు. కోనసీమ జిల్లా అమలాపురం పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థి నులు రాజమహేంద్ర వరంలో ఇంటర్ చదు వుతూ హాస్టల్‌లో ఉంటు న్నారు. వారిద్దరు హాస్టల్‌లో ఉండి చదవలేక రాజమహేంద్రవరం గోదావరి వంతెనపె నుంచి దూకే ప్రయత్నం చేశారు. దీంతో ఆటోడ్రైవర్ అడ్డుకుని వారిని పోలీసులకు అప్పగించారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో అతన్ని సన్మానించి బహుమతి అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ ఇద్దరు విద్యార్థినుల ప్రాణాలను కాపాడిన ఆటోడ్రైవర్ వ్యవహరించిన తీరు అభినందనీయమన్నారు.



ఆటోడ్రైవర్ కోటేశ్వరరావును సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ నరసింహకిషోర్



బాలాత్రిపుర సుందరి అమ్మవారి హుండీ కానుకలను లెక్కిస్తున్న దృశ్యం

బాలాత్రిపుర సుందరి అమ్మవారి హుండీ
ఆదాయం లెక్కింపు

పోర్టు సిటీ (కాకినాడ), అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కాకినాడలోనున్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో హుండీలు లెక్కించగా రూ.9 లక్షల 786 ఆదాయం వచ్చింది. మంగళ వారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ తనిఖీ దారు వడ్డి ఫణీంద్ర కుమార్ పర్యవేక్షణలో మొత్తం 8 హుండీలను లెక్కించారు. నోట్ల రూపంలో రూ.7,94,920, నాణేల రూపంలో రూ.1,05,866 కలిపి మొత్తం రూ.9,00,786 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వ హణాధికారి వందువల్లి వీర్రాజు చౌదరి తెలి పారు. ఈ ఆదాయం 40 రోజులకు వచ్చిం దని చెప్పారు. కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి బాబ్జి, ప్రధానార్చ కులు చెరుకూరి సుబ్రహ్మణ్యం, రామారావుపేట అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయం కార్య నిర్వహణాధి కారి బాదం శ్రీరామచంద్ర మూర్తితో పాటు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూర్యారావుపేట బ్రాంచి సిబ్బంది, రెవెన్యూ, పోలీస్ ఉద్యోగులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



యాత్రా.. స్పెషల్స్!

- ప్రముఖ పుణ్య క్షేత్రాల యాత్రలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సుల ఏర్పాటు
- కాకినాడ నుంచి 20 కొత్త బస్సులు సిద్ధం చేసిన అధికారులు
- పంచారామ క్షేత్రాల నుంచి అయోధ్య వరకు ఎక్కడికైనా వెళ్లొచ్చు
- శబరిమలైకి వివిధ ప్యాకేజీలతో ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

కార్పొరేషన్ (కాకినాడ), అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కాకినాడ నుంచి శబరిమలకు ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించింది. యాత్ర జరిగే రోజుల సంఖ్యనుబట్టి మార్గంలో ఆలయాల కవరేజీ ఉండనుంది. ఈ ఏడాదీ శబరిమలై యాత్రకు వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక అద్దె బస్సులను ఏర్పాటు చేసింది. మూడు రకాల ప్యాకేజీలతో ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. నాలుగు రోజుల ప్యాకేజీ, ఏడు రోజులు ప్యాకేజీ, 11 రోజుల ప్యాకేజీగా ఏర్పాటుచేశారు. మార్గంలో ఉన్న కొన్ని ఆలయాల కవరేజీలో కొద్దిగా వ్యత్యాసంతో నిర్వహిస్తారు. భక్తులు సందర్శించడానికి ఎంచుకున్న దేవాలయాల ఆధారంగా వారి అవసరాల మేరకు ఈ యాత్రలు రూపొందించారు.

శబరిమలై యాత్రల ప్యాకేజీ..

కాకినాడ నుంచి విజయవాడ కనకదుర్గ, శబరిమలైకి నాలుగురోజుల యాత్ర ప్యాకేజీతో సూపర్‌లగ్జరీ బస్సు ఏర్పాటు చేశారు. ఒక్కొక్కరికి టికెట్ ధర రూ.5 వేలు. 7 రోజుల ప్యాకేజీతో శ్రీశైలం, మహానంది, శ్రీపురం, అరుణాచలం, శబరిమలై, పళని, కాణిపాకం, తిరుపతి, విజయవాడకి సూపర్‌లగ్జరీ బస్సు ఏర్పాటుచేశారు. ఒక్కొక్కరికి టికెట్ ధర రూ.5850. అలాగే 11 రోజుల ప్యాకేజీతో విజయవాడ, శ్రీశైలం, మహానంది, మంత్రాలయం, హంపి, గోకర్ణ, మురుడేశ్వర్, మూగాంబికదేవి, ఉడిపి, ధర్మస్థలి, శ్రీరంగపట్నం, మైసూర్, బృందావనం, గురువాయర్, ఏరుమేలి, పంబ, శబరిమల, నరులేనిల్, తిరువనంతపురం, కన్యాకుమారి, రామేశ్వరం, మధురై పళని, అరుణాచలం, శ్రీపురం, కాణిపాకం, తిరుపతికి సూపర్‌లగ్జరీ బస్సు ఏర్పాటుచేశారు. ఒక్కొక్క టికెట్ ధర రూ.8,700 ఉంటుంది. ఆయా ప్యాకేజీలను బట్టి ఆ ప్రదేశాలుంటాయి. అయ్యప్ప భక్తులకు సేవలందించడంలో అనుభవం ఉన్న నిష్ణాతులైన డ్రైవర్లు బస్సులను నడుపుతారు.

కాకినాడ-శ్రీశైలం సర్వీసు రోజూ..

కాకినాడ నుంచి శ్రీశైలం వెళ్లాలనుకునే భక్తులకు ప్రతిరోజూ ఉదయం 7.30గంటలకు, సాయంత్రం 6.30 గంటలకు బస్సు సౌకర్యం ఉంది. కార్తీకమాసం నెలరోజులు అదనంగా సాయంత్రం 4.30గంటలకు ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటుచేశారు. ఈ బస్సులకు టిక్కెట్ ధర రూ.894గా ఉంది.

కాశీ, అయోధ్య యాత్ర స్పెషల్..
10 రోజులు.. 14 క్షేత్రాలు

అయోధ్యలో కొలువైన రాముడిని దర్శించుకోవాలనుకునే వారి కోసం అయోధ్యతోపాటు పలు పుణ్యక్షేత్రాలు కవరయ్యేలా ఆర్టీసీ పలు సర్వీసులు తీసుకువచ్చింది. టికెట్ ధర కూడా కాస్త అందుబాటులో ఉండడంతో ప్రయాణికులు ఆసక్తి చూపుతున్నారు. ఈ సర్వీసులు అయోధ్య మీదుగా కాశీ వరకు అందుబాటులో ఉన్నాయి. 10 రోజుల్లో 14 క్షేత్రాలకు ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా రూట్ మ్యాప్ ఉంటుంది. పూరి, కోణార్క్, సాక్షి గోపాలం, భువనేశ్వర్, జాజ్‌పూర్, గయ, బుద్ధగయ, శిరోగయ, కాశీ, త్రివేణి సంగమం, సీతామడి, ప్రయోగ, అయోధ్య, నైమిశారణ్యం వంటి పలు పుణ్యక్షేత్రాలు కవరయ్యేలా ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లుచేశారు. తక్కువ ఖర్చులోనే తీర్థయాత్రలకు వెళ్లాలనుకునే వారికి టూర్ ప్రయోజనం కలిగిస్తుంది. మరోవైపు ఈ సర్వీసుల్లో ప్రయాణం కోసం ఒక్కొక్క ప్రయాణికుడికి టికెట్ ధర రూ.12 వేలు ఆర్టీసీ నిర్ణయించింది.

అరుణాచల గిరిప్రదక్షిణ యాత్ర..

కాణిపాకం, శ్రీపురం, అరుణాచలం, కంచి, శ్రీకాళహస్తి పంచభూత లింగ క్షేత్రాల్లో ఒకటైన అరుణాచలం అగ్నిలింగ క్షేత్రం. పరమ పవిత్రమైన అరుణాచల గిరిప్రదక్షిణ సాక్షాత్తూ పరమ శివుని ప్రదక్షిణ అని భక్తుల విశ్వాసం. జీవితంలో ఒక్కసారైనా దర్శించుకోవాల్సిన పుణ్యక్షేత్రాల్లో ఇది ఒకటి. భక్తుల కోరిక మేరకు ఆర్టీసీ కాకినాడ డిపో ద్వారా పౌర్ణమి ముందురోజు అరుణాచలగిరి ప్రదక్షిణ యాత్రకు బస్సులు నడుపుతున్నారు. టిక్కెట్ ఒక్కొక్కరికీ రూ.3100గా ఉంది. అరుణాచలగిరి ప్రదక్షిణ యాత్ర బస్సులను గ్రూపుగా కూడా బుక్ చేసుకోవచ్చు.

ఒకేరోజులో పంచారామాల యాత్ర

కార్తీక మాసంలో ప్రత్యేక దర్శనాల కోసం ఆర్టీసీ పంచారామల టూర్ ప్యాకేజీని రూపొందించింది. కార్తీకమాసాన్ని శివునికి అత్యంత ప్రీతికరమైన మాసంగా చెప్తారు. అందుకే ఈ నెలలో ప్రముఖ శైవ క్షేత్రాలైన పంచారామాలను చాలామంది దర్శిస్తుంటారు. ఈ క్షేత్రాలన్నీ మన రాష్ట్రంలోనే ఉండడం విశేషం. ఒకే రోజులో ఈ ఐదు ఆలయాలను కవర్ చేసేలా ఆర్టీసీ ఓ స్పెషల్ ప్యాకేజీని అందుబాటులో ఉంచింది. కాకినాడ బస్టాండ్ నుంచి రాత్రి 8 గంటలకు బస్సు బయలుదేరుతుంది. ముందుగా అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, చివరిగా సామర్లకోట దర్శనం జరుగుతుంది. అనంతరం ప్రయాణికులతో బస్సు మరుసటిరోజు రాత్రికి కాకినాడ డిపోకు చేరుతుంది. కార్తీకమాసంలో ప్రతి శని, ఆదివారాల్లో అనగా నవంబరు 2,3,9,10,16,17,23,24, 30, డిసెంబరు 1 తేదీల్లో బస్సు పంచారామ క్షేత్రాలకు బస్సు రాత్రి 8 గంటలకు బయలుదేరుతుంది. పంచారామ టూర్ టికెట్ ధరలు ఎక్స్‌ప్రెస్ రూ.910, అల్ట్రా డీలక్స్‌కు రూ.1120, సూపర్ లగ్జరీకి రూ.1160గా ఉన్నాయి.

పర్యటన ఇలా..

కాకినాడ నుంచి నేరుగా పంచారామాల్లో ఒకటమైన అమరావతికి ముందు వెళ్తారు. అక్కడి అమరలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకుని అక్కడి నుంచి పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి వెళ్తారు. అక్కడ సోమేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటారు. అనంతరం పాలకొల్లు బయలుదేరి వెళ్లి అక్కడి క్షీర రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకుంటారు. తర్వాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామానికి బయలుదేరతారు. అక్కడ భీమేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటారు. అక్కడి నుంచి చివరిగా కాకినాడ జిల్లా సామర్లకోటలోని కుమారభీమేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న తర్వాత బస్సు కాకినాడ డిపోకి చేరుకోవడంతో యాత్ర ముగుస్తుంది. ప్యాకేజీలో భాగంగా కేవలం బస్సు ప్రయాణం మాత్రమే ఉంటుంది. ఆహారం, అక్కడి ఎంట్రీ టికెట్లు వంటివి యాత్రికులే చూసుకోవాలి.

టికెట్ బుకింగ్ ఇలా..

ప్రత్యేక బస్సులకు టికెట్‌లను కాకినాడ బస్ డిపోలో, ఆన్‌లైన్‌లో, ఆథరైజ్డ్ ఏజెంట్ల వద్ద ముందుగా పొందవచ్చు. భక్తులు బస్సు సరిపడా ఉండి కోరితే కావాల్సిన ప్రదేశానికి బస్సులు నేరుగా కూడా పంపుతారు. అద్దె ప్రాతిపదికన కూడా మొత్తం బస్సును బుక్ చేసుకునే అవకాశం ఉంది. ఆయా బస్సుల రిజర్వేషన్ కోసం 9959225564, విచారణ కోసం 9959225543 నెంబర్లను సంప్రదించవచ్చు.

తుఫాన్ ప్రభావంతో తొమ్మిది సూపర్ ఫాస్ట్
ఎక్స్‌ప్రెస్ రైళ్ల రద్దు

సామర్లకోట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఒడిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల తీరప్రాంతాలలో మరికొద్ది గంటలలో రానున్న డానా తుపాన్ కారణంగా విశాఖ నుంచి విజయవాడ వైపు రాకపోకలు సాగించే పలు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళను 23, 24 తేదీల్లో రద్దు చేసినట్లు మంగళవారం సామర్లకోట రైల్వే ఉన్నతాధికారు లకు సమాచారం అందింది. అధికారుల నుంచి ఆంధ్రజ్యోతి సమాచారాన్ని సేకరించింది. హౌరా-ఫలక్‌నుమా మధ్య నడిచే (12703) ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్, సిల్చార్-సికింద్రాబాద్ మధ్య నడిచే (12514) ఎక్స్‌ప్రెస్‌లు ఈ నెల 23న రద్దయ్యాయి. ఖర్గపూర్-విల్లుపురం మధ్య నడిచే (22603) ఎక్స్‌ప్రెస్, షాలీమార్- హైద రాబాద్ మధ్య నడిచే (18045) ఈస్టుకోస్టు ఎక్స్‌ప్రెస్, హౌరా-బెంగుళూరు మధ్య నడిచే (12863) ఎక్స్‌ప్రెస్, షాలీమార్- వాస్కోడిగామా మధ్య నడిచే (18047) ఎక్స్‌ప్రెస్, హౌరా-చెన్నై మధ్య నడిచే (12839) మెయిల్ ఎక్స్‌ప్రెస్, పాట్నా-ఎర్నాకుళం మధ్య నడిచే (22644) ఎక్స్‌ప్రెస్, సత్రాగంచి-చెన్నై మధ్య నడిచే (06090) ఎక్స్‌ప్రెస్‌లు 24న రద్దయ్యాయి. ఆయా రైళ్ళల్లో రిజర్వేషన్‌తో ప్రయాణించేవారు ఆయా తేదీలలో రద్దు సమయాలను పరిశీలించుకుని తమ ప్రయాణాలను మార్పులు చేసుకోవాలని అధికారులు సూచించారు. రద్దు అయిన రైళ్ళ వివరాలు, రిజర్వేషన్ టిక్కెట్ల రుసుములు చెల్లించడం వంటి సమాచారం సమీప రైల్వే స్టేషన్ బుకింగ్ కార్యాలయాల వద్ద సంప్రదించాలని రైల్వే ఉన్నతాధికారులు ఆ సమాచారంలో తెలిపారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాస్

పాదగయ ఈవోగా జగన్మోహన శ్రీనివాస్ బాధ్యతల స్వీకారం

పిఠాపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం పాదగయ క్షేత్రం సహాయ కమిషనరు, కార్యనిర్వహణాధికారిగా కాట్నం జగన్మోహన శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. శనివారమే జాయినింగ్ రిపోర్టు ఇచ్చిన ఈయన మంగళవారం ఇప్పటి వరకు ఈవోగా పనిచేసి తుని లోవ దేవస్థానం డిప్యూటీ కమిషనరు, ఈవో పి.విశ్వనాథరాజు నుంచి చార్జి తీసుకున్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని ఈవో తెలిపారు. ఈయన ప్రస్తుతం రాజమహేంద్రవరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పెద్దాపురం మహారాణి సత్రం ఇన్‌చార్జి ఈవోగా పని చేస్తున్నారు. పాదగయ ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈయన గతంలో పెనుకొండ వాసవికన్యకాపరమేశ్వరి దేవస్థానం, చదలవాడ వేంకటేశ్వరస్వామి దేవస్థానం (తొలి తిరుపతి) ఈవోగా పనిచేశారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా టెన్నిస్ జట్ల ఎంపిక



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

కాకినాడ అర్బన్, అక్టోబరు 22: కాకినాడలోని జిల్లా క్రీడా మండలి మైదానంలో మంగళవారం ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా టెన్నిస్ అండర్-17, 19 విభాగాల్లో బాలబాలికల జట్లను ఎంపిక చేసినట్టు కార్యదర్శి లంకా జార్జి తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. టెన్నిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి టి.రా మ్‌కుమార్, పీఈటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వి.రవిరాజు, కోశాధికారి రవిసుందర్‌కొర్, సహాయ కార్యదర్శులు జి.సు నీల్‌కుమార్, కె.పరుశురామ్, అండర్-19 కార్యదర్శి రత్న శామ్యూల్, పీడీలు మంగాయమ్మ, టీటీ వర్మ, వి.నీలిమ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆర్టీసీలో అప్రెంటిస్‌షిప్‌కు....

కార్పొరేషన్ (కాకినాడ), అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో ఆర్టీసీలో అప్రెంటిస్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలని కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసరావు తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, వెల్డర్... కాకినాడ జిల్లాకు సంబంధించి డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, వెల్డర్, తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి డీజిల్ మెకానిక్, మోటారు మెకానిక్ ట్రేడ్స్‌లో ఖాళీలు ఉ న్నాయి. ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ నెల 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. నవంబరు 8న సర్టిఫికెట్ల పరిశీలన జరు గుతుంది. ఒక జిల్లాలో సంబంధిత ట్రేడ్లలో ఖాళీలు లేకపోతే వేరే జిల్లాలో పని చేసేందుకు అంగీకార పత్రం రాసి ఇవ్వాలి. మరిన్ని వివరాలకు 08922-294906 నెంబరును సంప్రదించవచ్చు.

ఐటీఐల్లో ప్రవేశానికి...

కార్పొరేషన్ (కాకినాడ), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లోని ప్రభుత్వ ఐటీఐలు, కాకినాడ, జగ్గంపేటల్లోని ప్రైవేటు ఐటీఐల్లో ప్రవేశా నికి 5వ విడత నోటిఫికేషన్ విడుదలైంది. ఐటీఐ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్ సైట్‌లో ఈనెల 26వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న అభ్యర్థులు దగ్గరలోని ప్రభుత్వ, ప్రయివేట్ ఐటీఐల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆన్‌లైన్ నమోదు పత్రాలతో హాజరై ఈ నెల 27వ తేదీలోపు వెరిఫికేషన్ చేసుకోవాలని కాకినాడ జిల్లా కన్వీనర్ ఎంవీజీ వర్మ సూచించారు. వెరిఫికేషన్ చేయించుకోని అభ్యర్థులు మెరిట్ జాబితాకు పరిగణించమని చెప్పారు.



సిల్టును తొలగిస్తున్న దృశ్యం

పాదగయ పుష్కరిణిలో సిల్టు తొలగింపు

పిఠాపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలోని పాదగయ పుష్కరిణిలో సిల్టు తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. మహాలయ అమావాస్య పర్వదినాల సమయంలో పిండ ప్రదానాలు నిర్వహించి వాటిని పుష్కరిణిలో కలపడం వలన నీరు రంగు మారడంతో పాటు అందులో వ్యర్థాలు ఉండిపోయాయి. దీంతో నీటిని తొలగించారు. ఈలోగా దసరా శరన్నవరాత్రులు ప్రారంభం కావడంతో అమ్మవార్ల తెప్పోత్సవం కోసం మరలా నీరు పెట్టారు. పుష్కరిణిని శుభ్రం చేయకుండానే నీరు పెట్టడంతో రంగు మారింది. తెప్పోత్సవం ముగియగానే నీటిని పూర్తిగా తొలగించారు. నవంబరు 2వ తేదీ నుంచి కార్తీక మాసం ప్రారంభం కానున్న



నేపథ్యంలో పుష్కరిణిని శుభ్రం చేయాలని నిర్ణయించారు. 40 మంది కార్మికులను వినియోగించి రెండు రోజులుగా పుష్కరిణిలో సిల్టును తొలగించి ట్రాక్టర్ల సహాయంతో తరలిస్తున్నారు. ఒకట్రెండు రోజుల్లో పనులు పూర్తవుతాయని ఆలయ పూర్వ సహాయ కమిషనరు పి.విశ్వనాథరాజు, ప్రస్తుత ఈవో కేజేఎం శ్రీనివాస్ తెలిపారు. పూర్తిగా బురద తొలగించి కొత్త నీరు పెడతామని వారు చెప్పారు.



2013లో ఆత్మహత్య చేసుకున్న కిరణ్ కుటుంబ సభ్యులు (పాత చిత్రం)

వ్యాపార లావాదేవీలతో ఎంతో ఉన్నతంగా బతికి వందలాది మందికి జీవనోపాధి కల్పించిన ఆ కుటుంబం నేడు ఛిన్నాభిన్నమైంది. ఆర్థిక సమస్యలో, ఆరోగ్య సమస్యలో తెలియదు గానీ ఆ కుటుంబంలోని వారు వరుసగా ఆత్మహత్యకు పాల్పడుతుండడం సంచలనమైంది. 2013లో కుమారుడు, కోడలు, మనుమలు ఆత్మహత్య చేసుకున్నారు. నేడు తల్లిదండ్రులు ఆత్మహత్యకు పాల్పడ్డారు.



మంగళవారం ఆత్మహత్య చేసుకున్న రాంబాబు-నాగమణి దంపతులు (పాత చిత్రం)

కష్టాలే కడతేర్చాయా!

» 11 ఏళ్ల కిందట కొడుకు, కోడలు, మనుమల ఆత్మహత్య... నేడు తల్లిదండ్రులు » అంబాజీపేటలో విషాదఛాయలు

అంబాజీపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట పెద్ద వీధికి చెందిన పాబోలు రామసుబ్రహ్మణ్యం, కుమారుడు వెంకటకిరణ్ 2010కి ముందు అంబాజీపేటలో ఆయిల్‌మిల్లు ఏర్పాటు చేశారు. లాభాలు ఆర్జించి ఎంతో మందికి ఉపాధి కల్పించారు. అదే సమయంలో అయినవిల్లి మండలం సిరిపల్లిలో సుబ్రహ్మణ్యేశ్వర ఆగ్రో ప్రొడక్ట్స్ పేరుతో కొబ్బరి నూనె వ్యాపారం చేసేందుకు, ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సన్నాహాలు చేశారు. అయితే అందుకు స్థానికులు అభ్యంతరం తెలిపారు. నెలల తరబడి నిరసన తెలిపి ధర్నాలు చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ వారు ఫ్యాక్టరీని ప్రారంభించారు. అయితే తీవ్ర నష్టాలు రావడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంది. అప్పటి నుంచీ తీవ్ర సమస్యలతో సతమతమవుతోంది. దీంతో కుమారుడు కొన్ని ఆస్తులను విక్రయించేందుకు చర్యలు చేపట్టాడు. అయినా ఆర్థికంగా కోలుకోలేక పోయారు. 2013 అక్టోబరు 10న తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఓ హోటల్‌లో పాబోలు రాంబాబు కుమారుడు వెంకటకిరణ్, కోడలు లక్ష్మీశ్వేత, మనుమరాలు శ్రావణి, తొమ్మిది నెలల మనుమడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఆ నాటి నుంచీ మనోవేదనకు గురైన రాంబాబు-నాగమణి దంపతులు కుమార్తె సాయంతో జీవిస్తున్నారు. అంబాజీపేట పెద్ద వీధిలో ఆదిత్య గార్మెంట్స్ షాపు పెట్టి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ వ్యాపారంలోనూ నష్టాలు వచ్చాయి. కొవిడ్ సమయం నుంచీ ఆర్థిక ఇబ్బందులు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రాంబాబు-నాగమణి దంపతులు మంగళవారం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ పరిణామం స్థానికులను కలిచి వేసింది. బంధుమిత్రులు కన్నీరుమున్నీరయ్యారు.





గుమ్మళ్ళదొడ్డిలో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి శివగణేష్, ప్రధాన రహదారిపై బైఠాయించిన స్థానికులు

అస్సాగో ఇథనాల్ పరిశ్రమను తొలగించాల్సిందే

» గుమ్మళ్ళదొడ్డిలో నిరవధిక దీక్షకు దిగిన శివగణేష్, సూర్యచంద్ర » ప్రధాన రహదారిని దిగ్బంధించిన ప్రజలు

గోకవరం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి సమీపంలో నిర్మించిన కాలుష్య కారకమైన అస్సాగో ఇథనాల్ పరిశ్రమను వెంటనే తొలగించాలని కోరుతూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మరోతి శివగణేష్, సామాజిక సేవా కార్యకర్త పాటంశెట్టి సూర్యచంద్ర స్థానికులతో కలిసి నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. గుమ్మళ్ళదొడ్డిలోని రామాలయం వద్ద చేపట్టిన దీక్షకు గుమ్మళ్ళదొడ్డి, అచ్చుతాపురం, బావాజీపేట, వెదురుపాక గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించారు. జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. శివగణేష్, సూర్యచంద్ర మాట్లాడుతూ నివాస గృహాల మధ్య కాలుష్య కారకమైన పరిశ్రమను ఏవిధంగా ఏర్పాటు చేశారో ప్రజలకు వివరించాలని డిమాండు చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా పరిశ్రమను స్థాపించి అనారోగ్యంపాలు చేస్తారా అని ప్రశ్నించారు. జనావాసాల మధ్య పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం ఎలా అనుమతి అచ్చిందో అర్థం కావట్లేదన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా పలుమార్లు ఉన్నతాధికారులను వివరాలు అడిగినప్పటికీ కనీస సమాచారం ఇవ్వలేదన్నారు. గ్రామం నుంచి పరిశ్రమను తరిమికొట్టే వరకు దీక్ష కొనసాగుతుందన్నారు. తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ కాలుష్యకారక పరిశ్రమను జనసేన ప్రోత్సహించదన్నారు. ఈ విషయాన్ని తమ అధినాయకుడి దృష్టికి తీసుకెళ్తానన్నారు. చుట్టూ చమురు కంపెనీలు ఉండగా మధ్యలో అత్యంత ప్రమాదకరమైన ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు హేయమైన చర్య అన్నారు. అస్సాగో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ స్థానికులు ప్రధాన రహదారిని దిగ్బంధించారు. రాజమహేంద్రవరం వైపు వెళ్లే వాహనాలు, రంపచోడవరం వైపు వచ్చే వాహనాల రాకపోకలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. పోలీసులు జోక్యం చేసుకుని నచ్చజెప్పడంతో ఆందోళన కారులు ప్రధాన రహదారిపై నుంచి దీక్షా శిబిరం వద్దకు వెళ్లిపోయారు.

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు






వివరాలు వెల్లడిస్తున్న రావులపాలెం సీఐ విద్యాసాగర్, స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు

ఆలమూరు, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): అంతర్ జిల్లా దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడలో ఈ నెల 15న జరిగిన దొంగతనం కేసును పోలీసులు చేధించారు. ఆలమూరు పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్‌ఐ ఎం.అశోక్ వెల్లడించారు. జొన్నాడకు చిటికెన సోమరాజు ఇంట్లో 312 గ్రాముల బంగారు వస్తువులను దొంగిలించిన పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన పందిరి వెంకటనారాయణ అలియాస్ నారిగాడు, నెల్లూరు జిల్లాకు చెందిన మహబూబ్ బాషాలను మంగళవారం జొన్నాడ సెంటర్లో అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 121 గ్రాముల బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన వస్తువులను నెల్లూరు జిల్లాలో తాకట్టు పెట్టినట్టు గుర్తించారు. త్వరలోనే వాటిని తీసుకొస్తామన్నారు. కేసును చేధించడానికి కొత్తపేట డీఎస్పీ గోవిందరావు, రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్‌ఐ ఎం.అశోక్, హెచ్‌సీ డి.సుబ్రహ్మణ్యస్వామి, సిబ్బంది ఎస్.బ్లేసన్, పి.గంగాధర్, కె.రాంబాబు, బి.నెహ్రూ, బి.శ్రీనివాసరావు, కేవీవీ రవికుమార్, వి.చిట్టిబాబు కృషి చేశారు.

భీమవరానికి చెందిన పందిరి వెంకటనారాయణపై రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 60 దొంగతనం కేసులు నమోదై ఉన్నాయి. చాలా కేసుల్లో జైలుకు వెళ్లాడు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో వున్న సమయంలో వెంకటనారాయణకు రాజ నెల్లూరు జిల్లాకు చెందిన మహబూబ్ బాషాతో పరిచయం ఏర్పడింది. జైలు నుంచి విడుదలయ్యాక వారిద్దరూ కలిసి ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి చోరీలకు పాల్పడేవారు. జొన్నాడలో దొంగతనం జరిగిన ఇంటి వద్ద సీసీ కెమెరాలు లేవు. అయితే పరిసరాల్లోని సీసీ ఫుటేజీ ద్వారా వీరిని గుర్తించి పట్టుకున్నట్టు సీఐ విద్యాసాగర్, ఎస్‌ఐ అశోక్ తెలిపారు.





హరినాథ్-ఉదయలక్ష్మి దంపతులు (పాత చిత్రం)

మరణంలోనూ... ఒక్కటిగానే...

భర్త మరణించిన రెండు గంటల్లోనే భార్య మృతి... ఇంద్రపాలెంలో అలుముకున్న విషాదం

కాకినాడ రూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): వాళ్లిద్దరూ వృద్ధ దంపతులు. సుమారు ఐదు దశాబ్దాలకు పైగా కలిసి జీవితం పంచుకున్నారు. వీరి అన్యోన్య దాంపత్య జీవితంలో ఇద్దరు కుమారులు, కోడల్లు, మనవళ్లతో ఏ చీకూచింతా లేకుండా వృద్ధాప్యంలో హాయిగా జీవితం గడచిపోతోంది. వృద్ధాప్యంలో సంభవించే అనారోగ్య రుగ్మతలతో భర్త ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించగా, ఆయన మరణాన్ని తట్టుకోలేక భార్య కూడా గుండెపోటుతో కుప్పకూలిపోయి ప్రాణాలు విడిచింది. ఈ ఘటన కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలో జరిగింది. ఇంద్రపాలెం గౌరీకేదారేశ్వర స్వామి ఆలయం సమీపంలో నివాసం ఉంటున్న అరిగెల హరినాథ్ (78), అరిగెల ఉదయలక్ష్మి(72) భార్యభర్తలు. వీరికి సాయివెంకటేశ్వరరావు (బాబీ), విశ్వేశ్వరరావు (చిన్ని) కుమారులు. ఇద్దర్నీ పెంచి ప్రయోజకులను చేశారు. కోడళ్లు, మనవళ్లు, మనవరాళ్లతో ఆనందంగా జీవిస్తున్నారు. వృద్ధాప్యంలో పలు రకాల అనారోగ్య రుగ్మతలతో బాధపడుతున్న హరినాథ్ సోమవారం రాత్రి మరణించాడు. తండ్రి మృతదేహాన్ని ఆసుపత్రి నుంచి ఇంటికి తీసుకొచ్చి ఫ్రీజర్‌లో పెట్టారు. ఇది చూసిన భార్య ఉదయలక్ష్మి తీవ్రంగా కుంగిపోయింది. కుమారులు, కోడళ్లు, బంధువులు బాధపడొద్దు అంటూ వారించారు. భర్త మరణాన్ని తట్టుకోలేక ఫ్రీజర్‌లో ఉన్న భర్త భౌతికకాయాన్ని చూస్తూనే రెండు గంటల వ్యవధిలోనే భార్య తనువు చాలించింది. తల్లిదండ్రులిద్దరూ ఒకేసారి మృతి చెందడంతో కుమారులు సాయివెంకటేశ్వరరావు (బాబీ), విశ్వేశ్వరరావు (చిన్ని) కన్నీరుమున్నీరుగా విలపించారు. ఎంతో అన్యోన్యంగా జీవితాంతం ఆనందంగా గడిపిన తల్లిదండ్రులు ఇలా రెండు గంటల వ్యవధిలోనే మృతి చెందారని కుమారులు తెలిపారు.



అవార్డు అందుకుంటున్న మణికుమార్

మణికుమార్‌కి 'ఆంధ్రరత్న' పురస్కారం

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన నాదస్వర కళాకారుడు తొనంగి మణికంఠకుమార్ 'ఆంధ్రరత్న' పురస్కారం అందుకున్నారు. విజయవాడలో ఆయనకు అన్నమయ్య జిల్లా మేజిస్ట్రేట్ పసుపులేటి శంకర్, కన్నడ నటి పంకజ అవార్డు చేశారు. ఈ సందర్భంగా మణికంఠను నగరంలోని సుబ్బారావు నగర్‌లో గల ఆయన స్వగృహంలో నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. కోనంగి రామారావు, పెద్దసాయిబాబా, బర్రే కొండబాబు, గారెడ పైడిరాజు, విజనగిరి బంగారు రాజు అభినందించారు.



నార్కెడిమిల్లి వద్ద గోదావరిలో గాలింపు చర్యలు, ఇన్‌సెట్‌లో గల్లంతైన అభిషేక్ (పాత చిత్రం)

గోదావరిలోకి జారి బాలుడి గల్లంతు

ఆత్రేయపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం నార్కెడిమిల్లి శివారు శెట్టిబలిజపాలేనికి చెందిన 13 ఏళ్ళ పిల్లి అభిషేక్ ఆదివారం సాయంత్రం సహచర మిత్రులతో కలిసి గోదావరి వద్దకు మలవిసర్జనకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు కాలుజారడంతో అభిషేక్ గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న స్థానికులు మూడు రోజులుగా గాలిస్తున్నారు. అభిషేక్ 8వ తరగతి చదువుతున్నాడు. తండ్రి మూడేళ్ల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. ఒక్కగానొక్క కుమారుడిని ప్రయోజకుడిని చేయాలనే తలంపుతో తల్లి నాగలక్ష్మి అప్పు చేసి 21 రోజుల క్రితమే దుబాయ్ వెళ్లింది. కొడుకు గల్లంతయ్యాడన్న సమాచారంతో హుటాహుటిన అక్కడి నుంచి తిరిగి వచ్చింది. అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు జాడ తెలియకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతోంది. బిడ్డ కోసం ఆ తల్లి పడిన వేదన స్థానికులను కలచివేసింది.

భర్త మందలించాడని ఆత్మహత్య

పిఠాపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలో వివాహిత ఆత్మహత్య చేసుకుంది. భర్త మందలించడంతో ఆత్మహత్యకు పాల్పడినట్టు భావిస్తున్నారు. ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్న పిఠాపురానికి చెందిన అనసూరి దుర్గాప్రసాద్, నర్సీపట్నానికి చెందిన నాగలక్ష్మి(28)కి 13 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరు పట్టణంలోని హెచ్‌పీ కంపెనీ సమీపంలోని అద్దె ఇంటిలో నివాసముంటున్నారు. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మంగళవారం ఉదయం ఇంటి నుంచి ఆటోతో వెళ్లిన దుర్గాప్రసాద్ మధ్యాహ్న భోజనానికి ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో నాగలక్ష్మి ఫోన్ మాట్లాడుతూ పట్టించుకోకపోవడంతో దుర్గాప్రసాద్ మందలించాడు. కోపంతో కేకలు వేసి తిరిగి బయటకు ఆటోతో వెళ్లిపోయాడు. తిరిగి వచ్చేసరికి తలుపులు వేసి ఉండడంతో అనుమానం వచ్చి బద్దలుకొట్టి లోపలకు వెళ్లగా నాగలక్ష్మి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని ఉంది. వివాహిత తమ్ముడి ఫిర్యాదు మేరకు పిఠాపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పిఠాపురం సీఐ శ్రీనివాస్, పట్టణ ఎస్‌ఐ మణికుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

పెనుగుదురు ఫీల్డ్ అసిస్టెంట్ ఆత్మహత్యాయత్నం

జనసైనికుల వేధింపులే కారణమంటున్న బాధితురాలి భర్త

కరప, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పెనుగుదురు ఫీల్డ్ అసిస్టెంట్ పనిచేస్తున్న పులపకూర సునీత మంగళవారం ఉదయం నిద్రమాత్రలు, టైల్స్ గమ్ సేవించి ఆత్యహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోలుకుంటోంది. స్థానిక జన సైనికుల వేధింపులే దీనికి కారణమని ఆమె భర్త వీరబాబు ఆరోపిస్తున్నాడు. బాధితులు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. కాకినాడ జిల్లా కరప మండలం పెనుగుదురు ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సునీతపై మూడు నెలలుగా స్థానిక జనసేన నాయకులు వేధింపులకు పాల్పడుతున్నారు. ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బండారు మురళి, గ్రామ కమిటీ అధ్యక్షుడు గంటా నానిబాబు, వీరమహిళ గుబ్బల భవానీ తదితరులు ఫీల్డ్ అసిస్టెంట్ సునీతను తప్పించి తమకు కావాల్సిన వ్యక్తిని నియమించుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ప్రతినెలా తమకు డబ్బులు ఇవ్వాలని, లేకపోతే ఉద్యోగం లేకుండా చేస్తామని సునీతను అసభ్య పదజాలంతో బెదిరించారని ఆమె భర్త వీరబాబు ఆరోపించాడు. ఈ ఘటనకు బాధ్యులైనవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని అతను డిమాండ్ చేశాడు. తమపై వస్తున్న ఆరోపణలను జనసేన నాయకులు బండారు మురళి, గంటా నానిబాబు ఖండించారు. ఆమెను డబ్బులు డిమాండ్ చేసినట్టు, అసభ్యంగా మాట్లాడినట్టు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ సునీత పలు అవకతవకలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. దీనిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు, ఉపాధి కూలీల సంతకాలతో కూడిన ఫిర్యాదు పత్రాన్ని ఈనెల 5వ తేదీన డ్వామా పీడీ, కరప ఏపీవోలకు అందజేశామన్నారు. రెండు రోజుల్లో అధికారులు దీనిపై విచారణకు రానున్నారని వారు చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కరప ఎస్‌ఐ తోట సునీత చెప్పారు.



కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ సునీత

రీసర్వేతో సమస్యల పరిష్కారం

అంబాజీపేట, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ గ్రామసభల్లో భూసమస్యలు, సరిహద్దు వివాదాలను పరిష్కరిస్తామని తహసీల్దారు జె.వెంకటేశ్వరి సూచించారు. వక్కలంక పంచాయతీ వద్ద సర్పంచ్ వాసంశెట్టి రేవతి అధ్యక్షతన సభలో మండల సర్వేయర్ గీతా రమేష్, వీఆర్వో కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

అమలాపురం

అమలాపురం • ముమ్మిడివరం • పి.గన్నవరం • రాజోలు

మోరిలో పొలంపిలుస్తోంది

అంతర్వేది, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): కేశవదాసుపాలెం, మోరి గ్రామాల్లో వ్యవసాయాధికారి టీవీ నరసింహం ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరిలో వ్యాధులు రాకుండా చేపట్టాల్సిన చర్యలు వివరించారు. ప్రభుత్వం అందించే పథకాలపై వివరించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నేతలు పాల్గొన్నారు.

అధ్వానంగా చల్లపల్లి ప్రధాన రహదారి




రావిచెట్టు సెంటర్‌లో చల్లపల్లి ప్రధాన రహదారి దృశ్యాలు

ఉప్పలగుప్తం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): చల్లపల్లిలో ప్రధాన రహదారి గోతులతో అధ్వానంగా ఉంది. గ్రామస్థులు చాలా కాలంగా ఈ రహదారిపై నరకయాతన పడుతున్నారు. అమలాపురం- ఎస్.యానాం ఆర్‌అండ్‌బీ రహదారిలో భాగంగా ఉన్న చల్లపల్లి రహదారిపై నిత్యం కెయిర్న్, ఓఎన్జీసీ భారీ వాహనాలు తిరుగుతుంటాయి. ఈరహదారిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఆ కంపెనీలదే. పూర్తి స్థాయిలో రహదారిని ఆధునికీకరించకుండా అక్కడక్కడా మరమ్మతులు చేయడంతో ఈరహదారి ఇప్పుడు స్థానికులకు ఇబ్బంది కల్గిస్తోంది. రహదారిని అభివృద్ధి చేయాలన్న గ్రామస్థుల అభ్యర్థనను ఓఎన్జీసీ, రవ్వ యాజమాన్యం పట్టించుకోకపోవడంతో ఇటీవల వర్షాలకు రహదారి దారుణంగామారి జనంసహనాన్నిపరీక్షిస్తోంది.

బీసీ వసతి గృహాన్ని పీహెచ్‌సీకి కేటాయించేలా నివేదిస్తా



బీసీ వసతిగృహాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

అంబాజీపేట, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): పుల్లేటికుర్రులో నిరుపయోగంగా ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని ఆయాగ్రామాల ప్రజలు, సర్పంచుల విజ్ఞప్తి మేరకు ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మార్పు చేసేందుకు ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తానని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎం.దుర్గారావుదొర తెలిపారు. ఈఏడాది జూలై17న బీసీ వసతి గృహాన్ని పీహెచ్‌సీకి కేటాయించండి అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంతో పాటు పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు కలెక్టర్‌కు వినతి అందించడంతో మంగళవారం ఆయన పుల్లేటికుర్రు సంత మార్కెట్‌లోఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. బాలుర వసతి గృహంలో ఉన్న గదులు, వసతులను ఆయన పరిశీలించారు. ముక్కామల పీహెచ్‌సీ పరిధిలో తొమ్మిది సచివాలయాలు ఉన్నాయని, వీటికి మధ్యప్రాంతంగా పుల్లేటికుర్రు ఉందని సర్పంచ్ బాలరాజు డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకువెళ్లారు. ఈవిషయంపై కలెక్టర్ ఆదేశాలతో మంగళగిరి కార్యాలయానికి నివేదిక పంపిస్తానని డీఎంహెచ్‌వో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో మార్పు చేసే అవకాశాలు ఉన్నాయన్నారు.వైద్యాధికారి ఇంద్రావతి, ఎంపీటీసీలు పబ్బినీడి రాంబాబు, వడలి కృష్ణమూర్తి, కుసుమ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి వి.లక్ష్మిపతి, హెల్త్‌సూపర్‌వైజర్ ఎ.రాధానరసింహం, మాజీ సర్పంచ్‌లు కాండ్రేగుల గోపాలకృష్ణ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

పి.గన్నవరం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రాయితీలతో కూడిన పంటలను సూచిస్తుందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మొండెపు లంకలో సర్వేసాయి ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.కోనసీమలో కొబ్బరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్‌ను ఎంచుకోవాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఈసంస్థకు జిల్లాలో14 మండలాలను కేటాయించిందన్నారు. ఇప్పటికే ఆయా మండలాల్లో 1450ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని, 3వేల ఎకరాలుదాటితే ఈప్రాంతంలో ఫ్యాక్టరీని ఏర్పాటుచేస్తారని, ఇప్పటికే నన్నాహాలు ప్రారంభించారన్నారు. తద్వారా ఈప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో పంటను పరిశీలించి రైతులకు సబ్సీడీలు అందిస్తారని సూచించారు. ఆయిల్‌పామ్ దిగుబడికి సంబంధించి జాతీయస్థాయిలో ఒక్కటే మార్కెట్ ఉంటుందని, దళారుల ప్రమేయం ఉండదని రైతే నేరుగా సరుకును విక్రయించుకోవచ్చునని సూచించారు. అనంతరం ఉద్యానశాఖ అధికారులు, సంస్థ ప్రతినిధులు ప్రభుత్వం అందించే రాయితీలు, సబ్సీడీలపై వివరించారు. సర్పంచ్ గుడాల రామారావు, ఉద్యానశాఖ అధికారి ఎం.రవి, కంపెనీ ప్రతినిధులు పి.వీరభద్రరావు, వెంకట కృష్ణంరాజు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కాట్రేనికోన, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): పల్లం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఒకటవ తరగతి విద్యార్థులకు విద్యాప్రవేశ్ ఎండ్‌లైన్ టెస్ట్‌ను నిర్వహించారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా పల్లం, చిర్రయానాం, బ్రహ్మసమేధ్యం పాఠశాలలను కేంద్రం ఎంపిక చేసింది. ఈఏడాది జూన్‌లో బేస్‌లైన్ పరీక్షను నిర్వహించగా, 90రోజుల కార్యక్రమం అనంతరం ఎండ్‌లైన్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ టెస్ట్‌ను డిప్యూటీ కలెక్టర్, సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎ.మధుసూదనరావు, ఏఎంవో పి.రాంబాబు పరిశీలించారు. విద్యాప్రవేశ్ అమలు తీరును పరిశీలించే క్రమంలో భాగంగా మండలంలో మూడు పాఠశాలలను పైలట్ ప్రాజెక్టుకు ఎంపిక జరిగిందన్నారు. న్యూఎడ్యుకేషన్ పాలసీ-2020 నిపుణ్‌భారత్‌లో భాగంగా ఒకటవ తరగతి ఉపాధ్యాయులకు ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీలో ఆరు రోజులు రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో 1,285 మంది ఉపాధ్యాయులకు 14బ్యాచ్‌ల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో ఎం.వెంకటరమణ, హెచ్‌ఎంలు మీనాకుమారి, మల్లాడి తేజేశ్వరి పాల్గొన్నారు.



పల్లం హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్

కూటమి ప్రభుత్వంలో పల్లెలకు మహర్దశ



చల్లపల్లిలో సీసీ రహదారికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

ఉప్పలగుప్తం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో పల్లెలకు మహర్దశ పట్టబోతోందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. రాష్ట్రమంతా ఒకే రోజు గ్రామసభల నిర్వహణ ద్వారా గ్రామాల అభివృద్ధికి బాటవేసి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చరిత్రకెక్కారని వ్యాఖ్యానించారు. పల్లె పండుగలో భాగంగా మంగళవారం చల్లపల్లి, కూనవరం, గోపవరం, సరిపల్లి గ్రామాల్లో సీసీ రహదారులకు శంకుస్థాపన చేశారు. సర్పంచ్‌లు ఇసుకపట్ల జయమణీరఘుబాబు, కుంచే బుల్లియ్య, వాకపల్లి ఈశ్వరీ సత్యనారాయణ, గెడ్డం స్వరూపాసురేష్‌బాబు, టీడీపీ మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, కూటమి నాయకులు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, నిమ్మకాయల చెల్లయ్యానాయుడు, బూసి బుజ్జిదొర, గొలకోటి చిన్నా, దంగేటి రవీంద్రనాథ్, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, ఆకుల రాము, ఆకుల బుజ్జి, పండు వెంకటేశ్వరరావు, రవణం మధు, పెయ్యల దుర్గారావు పాల్గొన్నారు.

టీటీడీ కల్యాణ మండపాన్ని ఆధునికీకరించాలి



కల్యాణమండపాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవ

మామిడికుదురు, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మామిడికుదురులో మూతపడిన తిరుమల తిరుపతి దేవస్థాన కల్యాణమండపాన్ని ఆధునికీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌ను కోరారు. మంగళవారం ఎమ్మెల్యే టీటీడీ కల్యాణ మండపాన్ని పరిశీలించారు. టీటీడీ కల్యాణ మండపం పైరేకును తొలగించి మరో అంతస్తు నిర్మించి, ఖాళీ స్థలాన్ని మెరక చేయాలని స్థలదాత మనవడు ఈలీ శ్రీనివాసరావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ మండపాన్ని ఏవిధంగా అభివృద్ధి చేయాలో, అధికారులతో మాట్లాడతానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట గుండుబోగుల పెదకాపు, వర్ధినీడి వెంకట్రామయ్య, ఒంద్రు శ్రీరామారావు, చాపె ఏకాదశి, మట్టా సత్తిబాబు, ఇంటి గణపతి, మహింద్ర పాల్గొన్నారు.

ఉచిత బస్సు సౌకర్యం హామీని అమలు చేయాలి

కాంగ్రెస్ నాయకుల నిరసన

మలికిపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తానని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని రాజోలు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బస్సు ప్రయాణం చేసి వారు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు రుద్రరాజు గోపాలకృష్ణరాజు, సరెళ్ల ప్రసన్న కుమార్‌మధురాజు పాల్గొన్నారు.

సముద్రజలాల్లో రూ.4,606 కోట్లతో ఓఎన్జీసీ కొత్త ప్రాజెక్టు

- ఓడలరేవులో ఓఎన్జీసీ పర్యావరణ సదస్సులో భిన్నాభిప్రాయాలు
- ఓడలరేవును అభివృద్ధి చేయలేదని ఆగ్రహం
- జీఎస్ 49, చంద్రిక క్షేత్రాల్లో పది బావుల్లో గ్యాస్ నిక్షేపాల అన్వేషణ




ఓఎన్జీసీ పర్యావరణ ప్రజాభిప్రాయ సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందరావు,సదస్సులో పాల్గొన్న నాయకులు, ప్రజలు

అల్లవరం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): కృష్ణగోదావరి బేసిన్ పరిధిలోని కాకినాడ ఓఎన్జీసీ అసెట్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు సముద్ర జలాల్లో రూ.4,606కోట్లతో జీఎస్-49, చంద్రిక ఆఫ్‌షోర్ క్షేత్రాల్లో పది బావుల్లో చమురు, సహజవాయివుల నిక్షేపాలు ఉత్పత్తి చేసేందుకు ఏర్పాటైన ప్రజాభిప్రాయ సదస్సులోప్రజాప్రతినిధులు, గ్రామ స్థుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఓడలరేవులో పాత రెండు టెర్మినల్స్ ద్వారా ఓఎన్జీసీ 35ఏళ్లుగా వేలకోట్ల చమురు నిక్షేపాలు తరలించుకుపోతున్నా ఓడలరేవు దత్తతకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని పలువురు జేసీ టి.నిషాంతి, ఆర్డీవో మాధవి,ఓఎన్జీసీ, కాలుష్య నియంత్రణ మండలి అధికారుల ముందు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పరావ్యరణ పరిరక్షణకు వింటా కన్సల్‌టెన్సి సంస్థను ఏర్పాటు చేశాం. రూ.4,606కోట్లతో సముద్ర జలాల్లో జీఎస్-49, చంద్రిక కొత్తప్రాజెక్టులతో పది కొత్తబావుల్లో గ్యాస్ నిక్షేపాలు తీస్తాం. 109కిలోమీటర్లు సముద్ర జలాలు కింద, భూమిపై మూడు కిలోమీటర్లు, పైపులైన్ వేస్తాం. సముద్రజలాల్లో రెండు మానవ రహిత ప్లాట్‌ఫామ్‌లు నిర్మిస్తాం' అని వింటా ల్యాబ్స్ అధినేత ఫణింద్రబాబు వివరించారు. ఓడలరేవు ఆన్‌షోర్ టెర్మినల్‌కు ఈకొత్త బావులు అనుసంధానం చేస్తామని, 350మీటర్ల లోతున జాకబ్ రిగ్గుతో డ్రిల్లింగ్ చేస్తామన్నారు. వింటా ల్యాబ్ పర్యవేక్షణలోజరిగిన సదస్సులో ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆగ్రహంతో ఓఎన్జీసీ నిర్లక్ష్య వైఖరిపై ధ్వజమెత్తారు. ఓడలరేవు తీరం వెంబడి సముద్ర కోత నివారణకు రూ.106కోట్లతో 15 గ్రొయిన్లు నిర్మిస్తామన్నారు. కొత్తప్రాజెక్టు అన్వేషణలో సముద్రజలాల్లో 350 మంది సిబ్బంది పని చేస్తారని చంద్రిక ప్రాజెక్టు ద్వారా 15.21బిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్, జీఎస్-49లో 2.06బిలియన్ క్యూబిక్ మీటర్ల క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఇప్పటి వరకు కాకినాడ అసెట్ పరిధిలో రూ.2,230కోట్ల సీఎస్ఆర్ నిధులు ఖర్చు చేశామన్నారు. ముందు జేటీ రామారావు పోలీస్ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ ఓడలరేవుగ్రామాన్ని ఓఎన్జీసీ దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని రిలయన్స్ సంస్థ ఇచ్చిన విధంగా ఓడలరేవు ఎస్.యానాం ప్రాంతాల్లో మత్స్యకారులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అమలాపురం మీదుగా ఓడలరేవు, ఎస్.యానాం టెర్మినల్స్ గ్రామాలకు వెళ్లేందుకు నాలుగులైన్ల బైపాస్ రోడ్లను నిర్మించాలన్నారు. ఓఎన్జీసీ వల్ల జరిగిన వంతెనలు, రోడ్ల నష్టాలపై సర్వే చేయాలని, ప్రాజెక్టు వ్యయంలో రూ.100 కోట్లు ఈప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సరిగ్గా పనిచేయడం లేదని పర్యావరణ రిపోర్టు బహిరంగపర్చాలన్నారు. కోనసీమలో ఓఎన్జీసీ వేదాంత, కెయిన్ కమాండ్ పెట్రోలియం సంస్థలు లక్షల కోట్లు ఆయిల్ వ్యాపారాలు చేసి ఈప్రాంత అభివృద్ధిని విస్మరించాయని, మొగ ఆధునికీకరణ చేయాలని ఎమ్మెల్యే ఆనందరావు డిమాండ్ చేశారు. ఓడలరేవుకు రక్షణ కల్పించాలని ఓడలరేవు గ్రామదత్తత, ఉపాధి చర్యలు చేపట్టాలని సర్పంచ్ మల్లాడి మంగాయమ్మ లేఖ సమర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు, మల్లాడి హనుమంతరావు, కొల్లు విష్ణుమూర్తి, ఇసుకపట్ల రఘుబాబు, సోమాని వెంకటరమణ, రామకృష్ణ, కొప్పాడి వెంకటరామకృష్ణ, పి.వెంకటేష్ ఓఎన్జీసీ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ పలు ప్రతిపాదనలుచేశారు. ఓఎన్జీసీ అధికారులు ప్రభల్ జైన్‌గుప్తా, నిర్మల్‌కుమార్, సునీల్‌కుమార్, భాస్కరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు, తహసీల్దారు వీవీ నరసింహారావు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నివారణ అందరి లక్ష్యం

అంతర్వేది, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): అప్పనరాములంక గ్రామంలో సఖినేటిపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో క్షయవ్యాధిపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాధితులు ఎటువంటి క్షయవ్యాధి లక్షణాలు ఉన్నా వెంటనే పీహెచ్‌సీలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి వైద్యం అందించనున్నట్లు చెప్పారు. సర్పంచ్‌లు ఇందుకూరి సుబ్బరాజు, వైద్యాధికారిణి దుర్గాకావ్య, వీవీఎస్ఎన్ మూర్తి, స్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్సీ శిక్షణ కోసం దరఖాస్తు గడువు 25 వరకు పొడిగింపు

అమలాపురం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి):ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులు డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించినట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి పి.జ్యోతిలక్ష్మీదేవి ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ శిక్షణ ఇవ్వడానికి నిర్ణయించామని దరఖాస్తు గడువును ఈనెల25వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ ప్రాతిపదికన ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

నేటి నుంచి ఆధార్ నమోదుకు ప్రత్యేక క్యాంపులు

అమలాపురం టౌన్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలాపురం పురపాలక సంఘ పరిధిలో ఈనెల22 నుంచి 25వరకు ఆధార్ నమోదు కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ రాజు తెలిపారు. ఐదేళ్ల నుంచి 18ఏళ్లు దాటిన వారు కొత్త ఆధార్‌కార్డుల నమోదుతో పాటు డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయనున్నట్లు చెప్పారు. ఆధార్‌కార్డు అప్‌డేట్ చేస్తారని తెలిపారు. 22న మెట్లకాలనీ, ఏబీఆర్ నగర్ సచివాలయాలు, 23న వంటెద్దు వీధి, వడ్డిగూడెం సచివాలయాలు, 24న కల్వకొలను వీధి, సూర్యనగర్ సచివాలయాలు, 25న అశోక్ నగర్, గొల్లగూడెం సచివాలయాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారన్నారు.

పాఠశాల నిర్వహణ నిధులు వెంటనే విడుదల చేయాలి

మామిడికుదురు,అక్టోబరు22(ఆంధ్ర జ్యోతి): ప్రభుత్వం పాఠశాల నిర్వహణకు నిధు లను వెంటనే విడుదల చేయాలని పీ ఆర్టీయూ సమావేశం డిమాండ్ చేసింది. సమావేశం గొగన్నమఠం మండలపరిషత్ అప్పర్‌ప్రైమరీ స్కూల్‌లో జిల్లా అధ్యక్షుడు దీపాటి సురేష్ బాబు అధ్యక్షతన మంగళ వారం జరిగింది. జీవో నెం:117 రద్దును వేగవంతం చేయాలని, 30 శాతం ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయులు వి.శ్రీనివాస్, ఎం.అమృతరావు, వైప శ్లంరాజు, జి.సాయిబాబా పాల్గొన్నారు.

భట్నవిల్లిలో 17 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

అమలాపురంరూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ ఉంచారన్న సమాచారంతో రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ ఎం.స్నేహిత ఆధ్వర్యంలో అధికారుల బృందం మంగళవారం భట్నవిల్లిలో ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. బలభద్ర మల్లికార్జునరావు ఇంట్లో 9, బలభద్ర పాపారావు కిరాణా అండ్ కూల్‌డ్రింక్ షాపులో 8గ్యాస్ సిలిండర్లు అక్రమంగా నిల్వ ఉంచడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసులు నమోదు చేశారు. దాడిలో విజిలెన్స్ అధికారి నాగవెంకటరాజు, నవీన్‌కుమార్, వలీ, లోవరాజు, భారతి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల పరిశీలన

ముమ్మిడివరం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): రాణేలంకలో వున్న సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా ఐసీడీఎస్ పీడీ ఝాన్సీరాణి, ఇంజనీరింగ్ విభాగం డీఈఈ సుబ్బరాజు మంగళవారం పరిశీలించారు. గురుకుల పాఠశాల స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ కలెక్టర్ మహేష్‌కు మార్, ఎంపీ గంటిహరీష్‌మాధర్‌లకు ఫిర్యాదు చేసిన మేరకు కలెక్టర్ ఆదేశాలతో వారు పాఠశాల వసతిగృహం, భోజనశాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థుల సమస్యల అడిగి తెలుసుకున్నారు. నివేదికను కలెక్టర్‌కు అందిస్తామని వారు చెప్పారు.

జనావాసాల మధ్యన మద్యం షాపును తొలగించండి



మద్యం దుకాణం వద్దని సీఐకు తెలియజేస్తున్న గ్రామస్తులు

మామిడికుదురు, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): పాశర్లపూడి బొమ్మిడిపాలెం ప్రాంతంలో జనవాసాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలంటు స్థానికులు నిరసన చేపట్టారు. మంగళవారం రాజోలు ఎక్సైజ్ సీఐ వీరబాబు మద్యం దుకాణానికి విచారణ నిమిత్తం రాగా గతంలో ప్రభుత్వం తొలగించిన షాపులో మళ్లీ మద్యం షాపునకు ఏవిధంగా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. మద్యం దుకాణం వల్ల అప్పట్లో అనేక ఇబ్బందులు పడ్డామని, ఉద్యమించి దుకాణాన్ని వేరే ప్రాంతానికి తరలించేలా పోరాటం చేసినట్లుగా పేర్కొన్నారు. మళ్లీ తొలగించిన అదేషాపులో ఏవిధంగా దుకాణానికి అనుమతిచ్చారని సీఐను నిలదీశారు. ఈప్రాంతంలో మద్యం దుకాణం ఉండకూడదని, దీనిపై పోరాటం చేస్తామని తెల్పి చెప్పారు. సీఐ వీరబాబు మాట్లాడుతూ దుకాణాన్ని వేరేప్రాంతానికి తరలించే విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

కొబ్బరి రైతులు మేలు కోసం కోకో పార్క్



మాట్లాడుతున్న రాజోలు ఎమ్మెల్యే దేవ

మలికిపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): తీర ప్రాంతంలో వేలాది ఎకరాల కొబ్బరి తోటల రైతుల ప్రయోజనాలు కోసం తూర్పుపాలెంలో కోకో పార్క్ ఏర్పాటు చేస్తే కొబ్బరి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. కేశనపల్లిలో సర్పంచ్ యనుమల నాగు అధ్యక్షతన జరిగిన రైతుల సభలో ఆయన మాట్లాడుతూ కోకో పార్క్ ఏర్పాటుకు 25ఎకరాల భూమి అవసరమని భూమి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కోకో పార్క్ ఏర్పడితే కొబ్బరి ఉపఉత్పత్తుల ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుం ద న్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ ప్రసాద్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బీవీ రమణ మాట్లాడుతూ కొబ్బరి పార్క్ ఏర్పాటు చేయడం ద్వారా ఈప్రాంతం లోని రైతులు తమ ఉత్పత్తులకు మంచి ధరలు పొందవచ్చునని అన్నారు. అందుబాటులో ఉన్న ఈఉత్పత్తులతో పది రకాల ఉప ఉత్పత్తులను తయారు చేయవచ్చునన్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ తమ తోటలు ఉప్పు నీటితో చనిపోయాయని, తోటలు పునరుద్ధరించడానికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. డీఆర్‌డీఏ పీడీ శివశంకరప్రసాద్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ పెదకాపు, వేణుగోపాలరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా చూడాలి

పి.గన్నవరం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని మండల స్థాయి అధికారులకు ఆర్డీవో పి.శ్రీకర్ సూచించారు. ప్రజల నుంచి అర్జీలు, సమస్యలపై జాప్యం చేయకుండా పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నారు. మండల స్థాయి అధికారులకు తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన రివ్యూ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమస్య జఠిలమైతే తన దృష్టికి తీసుకురాలని, జాప్యం తగదని అధికారులను ఆర్డీవో హెచ్చరించారు. అధ్వానంగా అర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రహదారులను గుర్తించి ప్రభుత్వం ఆదేశాల మేరకు గుంతలు పూడ్చడం, కొత్త రోడ్లు తదితర పనులను సంక్రాంతి నాటికి పూర్తిచేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందుగానే ప్రణాళికబద్ధంగా పనులు నిర్వహించుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటు గ్రామస్థాయిలో వైద్య పరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని వైద్య శాఖాధికా రులకు ఆయన సూచించారు. శాఖలు వారీగా నిర్వహించిన సమీక్షలో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అధికారులు ఆర్డీవోకు వివరించారు. సమీక్షలో తహశీల్దార్ పి.శ్రీపల్లవి, ఎంపీడీవో కేవీ ప్రసాద్, ఆర్‌అండ్‌బీ జేఈ రాజేంద్ర, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కళ్యాణచక్రవర్తి, ఇరిగేషన్ జేఈలు ఆనంద్‌కిరణ్, సుందర్‌సింగ్, పీఆర్ జేఈ కె.కిరణ్, ఎంఈవో కె.హెలీనా పాల్గొన్నారు.



మండలస్థాయి అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న ఆర్డీవో పి.శ్రీకర్

సొమ్ములు స్వాహా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



పుల్లేటికుర్రులో నిరసన తెలియజేస్తున్న డ్వాక్రా మహిళలు

అంబాజీపేట,అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): పుల్లేటికుర్రు యూనియన్ బ్యాంకు పరిధిలో డ్వాక్రా సంఘ సభ్యులు చెల్లించిన సొమ్మును బ్యాంకుకు చెల్లించకుండా స్వాహా చేసిన బ్యాంకు కస్టమర్ పాయింట్ నిర్వాహకురాలిపై చర్యలు తీసుకోవాలని సంఘ సభ్యులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పుల్లేటికుర్రుర పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. డ్వాక్రా సంఘ సభ్యులు చెల్లించిన రూ.18లక్షలు స్వాహా చేసినట్లు నిర్ధారించారు. ఈసొమ్ములోపరమట మణి తన సొంత బ్యాంకుఖాతాలో రూ.7లక్షల మేర జమచేసుకుంది. అయితే మిగిలిన11లక్షలు ఆమె వద్ద నుంచి రికవరీ చేస్తామని బీసీ పాయింట్ కోఆర్డినేటర్ ఎల్.నరేష్, ఏరియా మేనేజర్ కె.రఘుచరణ్ తెలిపారు. తాము కట్టిన రుణాలను బ్యాంకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సర్పంచ్ జల్లి బాలరాజు, సరస్వతుల వరప్రసాద్, ఎంపీటీసీ వడలి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు



సరిపల్లిలో టీడీపీ, జనసేన జెండా స్థూపాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు, కల్వకొలను తాతాజీ

ఉప్పలగుప్తం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): కూటమి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. గత ప్రభుత్వ పాలనా లోపాలను సవరించుకుంటూ సంక్షేమం అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. సరిపల్లిలో మంగళవారం టీడీపీ, జనసేన జెండా స్థూపాలను జనసేన నాయకుడు కల్వకొలను తాతాజీతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కూటమి నాయకులు ఇసుకపట్ల రఘుబాబు, అరిగెల నానాజీ, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, ఆకుల సూర్యనారాయణమూర్తి, కంఠంశెట్టి చిన్ని, లింగోలు పండు, చిక్కం సుధ, ఆకుల బుజ్జి, గుత్తాల సుభాష్ చంద్రరావు, దంగేటి బాబులు, సలాది నాగరాజు, మంచెం బాలకృష్ణ, చవటపల్లి సత్యనారాయణ, జిన్నూరి వాసు పాల్గొన్నారు.

మండపేట మున్సిపల్ ఏఈగా ఆంజనేయులు

మండపేట, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): మండపేట మున్సిపల్ ఏఈగా ఎ.ఆంజనేయులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొ రేషన్‌లో ఏఈగా పనిచేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వ రరావును, కమిషనర్ టి.వి.రంగారావు, డీఈ శ్రీనివాస్‌లను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడ పనిచేసిన ఏఈ భీమవరం వెళ్లారు.

కుమార్తె జ్ఞాపకార్థంతో అవార్డులు

యానాం, అక్టోబరు22 (ఆంధ్రజ్యోతి): స్థానిక శారదా విద్యా నికేతన్ పూర్వ విద్యార్థిని, చిక్కాల లక్ష్మీసునంద జయంతి సందర్భంగా తండ్రి, శారదా విద్యానికేతన్ హెచ్‌ఎం చిక్కాల వెంకటేశ్వరరావు, వెంకటలక్ష్మీ దంపతులు లక్ష్మీసునంద మెమోరియల్ అవార్డులను ప్రదానం చేశారు. పాఠశాలలో 6 నుంచి 10వతరగతి వరకు మొదటిర్యాంకు సాధించిన విద్యార్థునులను సత్కరించి, రూ.2వేలు నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపకలు అందజేశారు. జాతీయస్థాయి ఆటల పోటీల్లో పుదుచ్చేరి తరుపున బంగారు పతకం సాధించిన ఇద్దరు విద్యార్థునులను సత్కరించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు చింతా వెంకన్న, లైబ్రేరియన్ కందుకూరి సురేష్‌కుమార్, టీజీటీ సాలిగ్రామ సుబ్బరావు తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొని అభినందనలు తెలిపారు.

అమ్మవారి ఆలయం వద్ద అన్నసమారాధన

యానాం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): యానాం శివారు దొమ్మేటిపేట గ్రామంలో ఉన్న దుర్గాదేవి అమ్మవారి ఆలయం వద్ద నవరాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భంగా నిర్వాహకులు అన్నసమారాధన నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ప్రారంభించారు. కార్యక్రమంలో ముమ్మిడివరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుడిపూడి శివన్నారాయణ, బీసీ సంఘ నాయకులు గుత్తుల గోవిందజయ రామారావు, దంగేటి త్రిమూర్తులు గ్రామప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

యానాంలో న్యాయశాఖ కార్యదర్శి పర్యటన

యానాం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): పుదుచ్చేరికి చెందిన న్యాయశాఖ కార్యదర్శి డాక్టర్ ఎల్ఎ సత్యమూర్తి మంగళవారం పరిపాలనాధికారి మునిస్వామి, యానాం సబ్‌కోర్టు న్యాయమూర్తి రాజ్‌మోహన్‌తో కలిసి యానాంలో పర్యటించారు. కోర్టు శిథిలావస్థకు చేరుకుని, వర్షం నీరు లీకవ్వడంతో కోర్టు ప్రదేశాన్ని యానాం మున్సిపల్ కల్యాణ మండపంలోకి మార్చనున్నారు. ఇప్పటికే కల్యాణమండపంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. అధికారులతో కలిసి న్యాయశాఖ కార్యదర్శి కళ్యాణమండంలో కోర్టు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సమీక్ష నిర్వహించారు. యానానికి చెందిన న్యాయవాదులు పాల్గొన్నారు.

వెలుగులు నింపేందుకే జాతీయ జీవనోపాధి పథకం

ముమ్మిడివరం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): వీధి వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు జాతీయ జీవనోపాధి పథకం ఎంతో దోహద పడుతుందని మెప్మా సిటి మిషన్ మేనేజర్ భాస్కరరావు అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ విష్ణాలయం సెంటరులో కోయ్యల దుర్గారావు అధ్యక్షతన మంగళవారం జరిగిన వీధి వ్యాపారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులను గుర్తించి కార్డులు మంజూరు చేస్తామన్నారు. మెప్మా సీవో నాగరాజేశ్వరి, వ్యాపారులు చీకురుమెల్లి కృష్ణయ్య, మునికోటి రాంబాబు, సంసాని వెంకట్రావు గుద్దటి శ్రీనివాసరావు. ఎం.సాయిబాబా, కోనే రామ్మూర్తి పాల్గొన్నారు.

శ్రీకాంత్ అరెస్టులో కుట్రకోణం

వైసీపీ నాయకుల ఆరోపణ

ఉప్పలగుప్తం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు పినిపే విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ అరెస్టు వెనుక కుట్ర కోణం ఉందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు ఆరోపించారు. ఉప్పలగుప్తం అంబేడ్కర్ కమ్యూనిటీ హాలులో వైసీపీ మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి అధ్యక్షతన పార్టీ సమావేశం మంగళవారం జరిగింది. విశ్వరూప్ ఇమేజ్‌ను దెబ్బతీయాలనే లక్ష్యంతో హత్యకేసులో శ్రీకాంత్‌ను ఇరికించారని సమావేశంలో నాయకులు వ్యాఖ్యానించారు. సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, చీకట్ల కిశోర్, జిన్నూరి వెంకటేశ్వరరావు, ఎం. పుండరీకాక్షుడు, చిక్కం బాల సుబ్రహ్మణ్యం, కడిమి చిన్నవ రాజు పాల్గొన్నారు.

రీసర్వేతో సమస్యల పరిష్కారం

అంబాజీపేట, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ గ్రామసభల్లో భూసమస్యలు, సరి హద్దు వివాదాలను పరిష్కరిస్తామని తహసీల్దారు జె.వెం కటేశ్వరి సూచించారు. వక్కలంక పంచాయతీ వద్ద సర్పంచ్ వాసంశెట్టి రేవతి అధ్యక్షతన సభలో మండల సర్వేయర్ గీతా రమేష్, వీఆర్వో కనకమ హాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మోరిలో పొలంపిలుస్తోంది

అంతర్వేది, అక్టోబరు 21(ఆంధ్రజ్యోతి): కేశవదా సుపాలెం, మోరి గ్రామాల్లో వ్యవసాయాధికారి బీవీ నరసింహం ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించారు. వరిలో వ్యాధులు రాకుండా చేపట్టాల్సిన చర్యలు వివరించారు. ప్రభుత్వం అందించే పథకాలపై వివరించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కూటమి నేతలు పాల్గొన్నారు.

తిమ్మప్పదొడ్డిలో ఇరుకు ఇల్లే పాఠశాల





తిమ్మప్పదొడ్డి పాఠశాల భవన నిర్మాణం, దేవరపల్లిలో అద్దె ఇంట్లో ఇరుకు గదిలో పాఠశాల, పాఠశాల నిర్వహిస్తున్న ఇల్లు

- తిమ్మప్పదొడ్డి పాఠశాల పునాది దశలో నిలిచిపోయిన నిర్మాణం

రావులపాలెం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): పాఠశాల భవనం శిథిలస్థితికి చేరడంతో నూత న భవనం నిర్మించేందుకు పాఠశాల భవనాన్ని కూల్చివేశారు. ఆ సమయంలో విద్యార్థులను సమీపంలో ఉన్న ఒక ఇంట్లో ఉంచి పాఠశాల నిర్వహిస్తున్నారు. అయితే సంవత్సరం దాటినా పాఠశాల భవన నిర్మాణం పునాది దశ దాటక పోవడంతో ఇరుకు ఇంట్లో విద్యార్థులకు అవ స్థలు తప్పడం లేదు. రావులపాలెం మండలం దేవరపల్లి శివారు తిమ్మప్పదొడ్డి మండల పరిష త్ ప్రాథమిక పాఠశాల శిథిలస్థితికి చేరడంతో ఆధునికీకరణ పేరిట భవనాన్ని కూల్చివేశారు. ఆ సమయంలో విద్యార్థులను ఒక ఇంట్లో ఉంచి పాఠశాల నిర్వహిస్తున్నారు. పాఠశాల భవన ని ర్మాణం పునాది దశలో నిలిచిపోయింది. దీంతో ఆ ఇరుకుఇంట్లో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. పాఠశాల ఇలా ప్రైవేటు ప్రాంతాల్లో నిర్వ హించడంతో విద్యార్థులకు సంబంధించిన రికా ర్డులకు భద్రత ఎలా అంటూ విద్యార్థుల తల్లి దండ్రులు ఆవేదన చెందుతున్నారు.

కోట గ్రామాన్ని అభివృద్ధి చేస్తా: మంత్రి సుభాష్



కోట సభలో మాట్లాడుతున్న మంత్రి సుభాష్


నూతన మంచాలు పరిశీలిస్తున్న మంత్రి సుభాష్

కె.గంగవరం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): కోట గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని కార్మి కశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మన గ్రామం మన సుభాష్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో సమస్యలు గుర్తించి, పరి ష్కరించడం కోసం మన గ్రామం మన సుభాష్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పాత కోటలో ఆర్థిక ఇబ్బందులతో కోసూరి సుబ్బారావు ఇటీవల మరణించాడు. సుబ్బారావు భార్య సత్యవేణికి మంత్రి సుభాష్ రూ.20వేలు అందజేశారు. పిల్లల చదువులకు అయ్యే ఖర్చు భరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సర్పంచ్ మల్లిడి సుశీల, ఎంపీ టీసీ మెండి వెంకటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షుడు చిర్రా రాజ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ ములకల రామచంద్రరావు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలందించాలి

రామచంద్రపురం(ద్రాక్షారామ), అక్టోబ రు22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రికి పేదలు వస్తుంటారని, వారికి నాణ్యమైన వైద్యసేవలు అందించాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ వైద్యు లకు సూచించారు. మంగళవారంస్థానిక ఏరియా ఆసుపత్రిలో సీఎస్ఆర్‌నిధులతో కొనుగోలు చేసిన 50 నూతన బెడ్లను మంత్రి ప్రారంభించారు. ఏరియా ఆసుపత్రిలో మంచాలు పాడవడంతో కొత్తగా కొనుగోలు చేశామన్నారు. మం చాలు, పరుపులు, దుప్పట్లు వేసిన వార్డును మంత్రి ప్రారంభించారు. అనంతరం పలువార్డుల్లోకి వెళ్లి రోగులతో మాట్లాడారు. అందుతున్న వైద్యసేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న తల్లిదండ్రులు లేని యువ కునికి రూ.5వేలు ఆర్థిక సాయం మంత్రి సుభాష్ అందజేశారు. కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా క్టర్ ప్రవీణ్, డాక్టర్ చక్ర ధర్, కల్యాణ్‌బాబు, జనసేన పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి కృష్ణ, మాజీ కౌన్సిలరు దంగేటి గౌరీశం కర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందు

కె.గంగవరం, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): దంగేరులో మంగళవారం మేకలు, గొర్రెలకు వ్యాధులు సోకకుండా ఉండేందుకు నట్టల నివారణ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ కొప్పి శెట్టి వెంకట రమణ దీనిని ప్రారంభించారు. పశువైద్యాధికారి కె.వి.రామ రాజు 400 గొర్రెలు, 200మేకలకు నట్టల నివారణ మందు వేశారు.

మండపేట మున్సిపల్ ఏఈగా ఆంజనేయులు

మండపేట, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): మండపేట మున్సిపల్ ఏఈగా ఎ.ఆంజనే యులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొ రేషన్‌లో ఏఈగా పనిచేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఏఈ ఆం జనేయులు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వ రరావును, మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు, డీఈ శ్రీనివాస్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడ పనిచేసిన ఏఈ భీమవరం మున్సిపాల్టీకి బదలీ అయ్యారు.

ఉచిత బస్సు సౌకర్యం హామీని అమలు చేయాలి
కాంగ్రెస్ నాయకుల నిరసన

మలికిపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే మహిళ లకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తానని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని రాజోలు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బస్సు ప్రయాణం చేసి వారు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు రుద్రరాజు గోపాలకృష్ణరాజు, సరెళ్లప్రసన్న కుమార్,మధురాజు పాల్గొన్నారు.

వేగుళ్లకు రాష్ట్ర స్థాయిలో సేవచేసే అవకాశం కల్పించాలి


మండపేట నుంచి అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయానికి పాదయాత్రగా వెళ్తున్న టీడీపీ శ్రేణులు

- మండపేట నుంచి అన్నవరానికి తెలుగు తమ్ముళ్ల పాదయాత్ర

మండపేట, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుకు రాష్ట్ర స్థాయిలో ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలంటూ కపి లేశ్వరపురం, రాయవరం మండలాలకు చెందిన టీడీపీ నేతలు మంగళవారం మండపేట నుంచి అన్నవరానికి పాదయాత్ర చేపట్టారు. కపిలేశ్వ రపురం మండలం వాకతిప్పకు చెందిన అల్లూరి రామకృష్ణచౌదరి, రాయవరం మండలం చెల్లూరుకు చెందిన గ్రామ టీడీపీ అధ్య క్షుడు చుండు రాజు, టీడీపీ రాయ వరం మండల నాయకులు ఉండవల్లి రాంబాబు మంగళవారం మండపేట చేరుకుని ఎమ్మెల్యే వేగుళ్లతో కలిసి స్థానిక కేపీ రోడ్డులో ఉన్న వేంకటేశ్వ ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నవరానికి వారు చేప ట్టిన పాదయాత్రను ఎమ్మెల్యే వేగుళ్ల ప్రారం భించారు. కార్యక్రమంలో టీడీపీ నాయ కులు కర్రి తాతారావు, ఆలమూరు ఏఎంసీ మాజీ చైర్మన్ పువ్వల చిట్టిబాబు, టీడీపీ కపిలేశ్వ రపురం మండల అధ్యక్షుడు ముత్యాల వెంక ట్రావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోనా సత్యనా రాయణ, నూని యేసుబాబు, మార్ని రామకృష్ణ, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు



గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ చిన్నారావు

కపిలేశ్వరపురం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తుందని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ చిన్నా రావు కోరారు. మంగళవారం నేలటూరు పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస ర్పంచ్ కుక్కల వీరన్న అధ్యక్షతన జరిగిన రెవెన్యూ గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టులో సర్వేపూర్త యిన గ్రామాల్లో సీఎం ఆదేశాలతో కలెక్టర్ ఉత్తర్వుల మేరకు గ్రామంలో వివిధ భూస మస్యలపై రైతులతో గ్రామసభ నిర్వహించి నట్లు తెలిపారు. వివిధ సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.కూటమి నాయకులు, కార్యదర్శి, వీఆర్వోలు, రెవెన్యూ, సచి వాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కొత్తపేట ఆర్అండ్‌బీ రోడ్లు గోతులమయం

- రహదారి ఆధునికీకరించిన కొన్నాళ్లకే పెద్దపెద్ద గోతులు
- ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు


కొత్తపేట సత్యా సెంటర్ నుంచి దేవరపల్లి వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు గోతులమయమైన దృశ్యం


కొత్తపేట మెయిన్‌రోడ్డులో ఆర్అండ్‌బీ కార్యాలయం సమీపంలో గోతులమయంగా మారిన రహదారి

కొత్తపేట, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): కోట్లాది రూపాయలతో నిర్మించిన రావులపాలెం-కొత్తపేట ప్రధాన రహదారి, అలాగే కొత్తపేట మీదుగా దేవరపల్లి వెళ్లే ఆర్అండ్‌బీ రహదారి ఆధునికీక రించిన కొన్నాళ్లకే పెద్దపెద్ద గోతులు ఏర్పడటంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వందలాది వాహ నాలు వెళ్లే ఈరోడ్లలో పెద్దపెద్ద గోతులు ఏర్పడ టంతో ఈ రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. చిన్నపాటి వర్షానికే గోతులు నీటితో నిండిపోవడంతో వాహనదారులు గోతులను గుర్తించేలోపే ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆర్అండ్‌బీ కార్యాలయానికి కూతవేటు దూరంలో పెద్దపెద్దగోతులతో రోడ్లు ఛిద్రమైనప్పటికి సంబం ధిత శాఖ అధికారులు చూసిచుడనట్లు వ్యవహ రించడంపై విమర్శలకు తావిస్తుంది. రోడ్లు వేసిన గ్యారంటీ కాలపరిమితి పూర్తికానప్పటికి దాని మెయింటెన్స్‌ను కాంట్రాక్టరు చేపట్టకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈరోడ్లపై ప్రయాణించాలంటే ద్విచక్ర వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. కొత్తపేట ప్రధాన రహదా రికావడంతో నిత్యం స్కూల్‌బస్సులు, హైదరా బాద్ నుంచి వచ్చే ట్రాన్సుపోర్టు బస్సులు ఈ గోతులలో పడి ప్రమాదాలకు గురవుతున్నాయి. దీనిపై సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులకు చొర వచూపి గోతులను పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కోటిపల్లి ఉన్నత పాఠశాల సమస్యలపై మంత్రి సుభాష్ ఆరా

- మంత్రి సుభాష్ పాఠశాల సందర్శన
- పాఠశాల అభివృద్ధిపై టీచర్స్‌తో చర్చ


కోటిపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న కార్మిక శాఖ మంత్రి సుభాష్

కె.గంగవరం, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): కోటి పల్లి ఉన్నత పాఠశాలను కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం సందర్శించారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం అమ లును తనిఖీ చేశారు. విద్యార్థులతో మట్లాడి సమ స్యలపై ఆరా తీసారు. ఉపాధ్యాయ బృందంతో మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికితీసుకో వాల్సిన చర్యలు గురించి చర్చించారు. విద్యార్థుల కోసం 200 మధ్యాహ్న భోజనం ప్లేట్లు అంద జేస్తానని చెప్పారు. పాఠశాలకు వచ్చే పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాలని, సొంత పిల్లల్లా చూసుకోవా లని సూచించారు. అనంతరం రామ చంద్ర పురం డీఎస్పీ బి.రామకృష్ణ, పామర్రు ఎస్ఐ ఎస్.కె.జానీబాషా క్రమ శిక్షణ, చదువుల పట్ల ఉండాల్సిన శ్రద్ధ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈకార్యక్రమాల్లో హెచ్ఎం గోపాలకృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుమార్తె జ్ఞాపకార్థంతో అవార్డులు

యానాం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక శారదా విద్యా నికేతన్ పూర్వ విద్యా ర్థిని, చిక్కాల లక్ష్మీసునంద జయంతి సంద ర్భంగా తండ్రి, శారదా విద్యానికేతన్ హెచ్ఎం చిక్కాల వెంకటేశ్వరరావు, వెంకటలక్ష్మీ దంప తులు లక్ష్మీసునంద మెమోరియల్ అవా ర్డులను ప్రదా నం చేశారు. పాఠశాలలో 6 నుంచి 10వతరగతి వరకు మొదటిర్యాంకు సాధించిన విద్యార్థునులను సత్కరించి, రూ.2వేలు నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపకలు అందజేశారు. జాతీ యస్థాయి ఆటల పోటీ ల్లో పుదుచ్చేరి తరుపున బంగారు పతకం సాధించిన ఇద్దరు విద్యార్థునులను సత్కరిం చారు. కార్యక్రమంలో వ్యా యామ ఉపాధ్యా యుడు చింతా వెంకన్న, లైబ్రేరియన్ కందు కూరి సురేష్‌కుమార్, టీజీటీ సాలిగ్రామ సుబ్బరావు తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొని అభినందనలు తెలిపారు.

అన్నసమారాధన

యానాం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): యానాం శివారు దొమ్మేటిపేట గ్రామంలో ఉన్న దుర్గాదేవి అమ్మవారి ఆలయం వద్ద నవ రాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భంగా నిర్వాహకులు అన్నసమారాధన నిర్వహిం చారు. ఈకార్యక్రమాన్ని ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిది మల్లాడి కృష్ణారావు ప్రారంభించారు. కార్యక్రమంలో ముమ్మిడివరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుడిపూడి శివన్నారా యణ, బీసీ సంఘ నాయకులు గుత్తుల గోవిం దజయ రామారావు, దంగేటి త్రిమూర్తులు గ్రామప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

న్యాయశాఖ కార్యదర్శి పర్యటన

యానాం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): పుదుచ్చేరికి చెందిన న్యాయశాఖ కార్యదర్శి డా క్టర్ ఎల్‌పి సత్యమూర్తి మంగళవారం పరిపా లనాధికారి మునిస్వామి, యానాం సబ్‌కోర్టు న్యాయమూర్తి రాజ్‌మోహన్‌తో కలిసి యానాం లో పర్యటించారు. కోర్టు శిథిలావస్థకు చేరు కుని, వర్షం నీరు లీకవ్వడంతో కోర్టు ప్రదేశాన్ని యానాం మున్సిపల్ కల్యాణ మండపంలోకి మార్చనున్నారు. ఇప్పటికే కల్యాణమం డ పంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. అధికారు లతో కలిసి న్యాయశాఖ కార్యదర్శి కళ్యాణమం డంలో కోర్టు ఏర్పాట్లను పరిశీలించారు. న్యాయవాదులు పాల్గొన్నారు.

వెలుగులు నింపేందుకే జాతీయ జీవనోపాధి పథకం

ముమ్మిడివరం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): వీధి వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు జాతీయ జీవనోపాధి పథకం ఎంతో దోహద పడుతుందని మెప్మా సిటి మిషన్ మేనేజర్ భాస్కరరావు అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ విష్ణాలయం సెంటరులో కోయ్యల దుర్గారావు అధ్యక్షతన మంగళవారం జరిగిన వీధి వ్యాపారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెప్మా సీవో నాగరాజేశ్వరి, వ్యాపారులు చీకు రుమెల్లి కృష్ణయ్య, మునికోటి రాంబాబు, సంసాని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.


వాడపల్లి వెంకన్న ఆలయంలో భద్రసీతారామ చంద్రమూర్తుల దర్శనం

వాడపల్లిలో భద్రాచలం రాములోరి దర్శనం

ఆత్రేయపురం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా రెండో రోజు భద్రాచలంలో కొలువై ఉన్న శ్రీసీతారామచంద్రమూర్తి ఉత్సవ మూర్తుల ప్రచారరథం వాడపల్లి చేరుకుంది. ముఖద్వారం వద్ద ఆలయ ఉప కమిషనరు నల్లం సూర్యచక్రధరరావు, కనకదుర్గాదేవి దంప తులు రాములోరి ప్రచార రథానికి స్వాగతం పలికారు. అధిక సంఖ్యలో భక్తులు, సిబ్బంది ప్రచార రథం వెంట వందలాదిగా అనుసరిం చారు. కార్యక్రమంలో మేళతాళాలు, మంగళవా యిద్యాల మధ్య రాములోరి ఉత్సవమూర్తులను పుష్పాలతో అలంకరించారు. అనంతరం మండ పం వద్దకు తీసుకువచ్చి అధిష్టింపజేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న దళిత నాయకులు

దళితులను హత్యలు చేయించడమే వైసీపీ నైజం

రామచంద్రపురం(ద్రాక్షారామ), అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): దళితులను హత్యలు చేయించ డమే వైసీపీ నైజమని మరోసారి రుజువు అయిం దని టీడీపీ నాయకుడు ఆకుమర్తి చిన్న మాదిగ అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉండగా దళితులను ఊచకోత కోయించారని ఆరోపించారు. దీనికి ఉదాహరణ 2022లో జరిగిన వలంటీర్ దుర్గాప్రసాద్ హత్య అని విమర్శించారు. హత్య చేయించినవారే అనుమానం రాకుండా బాధితులను తప్పుదోవ పట్టించారని రెండున్నరేళ్ల జరిగినా బాధితులకు న్యాయం జరగలేదన్నారు. ఎన్డీఏ కూటమి అధికా రంలోకి వచ్చిన తరువాత మంత్రి సుభాష్ దృష్టికి బాధితులు తీసుకు వచ్చారని తెలిపారు. బాధిత కుటుంబానికి ఎన్డీఏ కూటమి ప్రభు త్వంలో న్యాయం జరిగిందని పేర్కొన్నారు. కోన సీమ జిల్లా విషయంలో కూడా విశ్వరూప్, అతని కుమారులు అధికారం అడ్డుపెట్టుకుని ఎంతో మంది అమాయకులను కేసుల్లో ఇరికించారని తెలిపారు. మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను విమ ర్శించే హక్కు విశ్వరూప్‌కు లేదన్నారు. విశ్వ రూప్ కుటుంబాన్ని వైసీపీ నుంచి బహిష్కరించా లని డిమాండు చేశారు. సమావేశంలో దొమ్మల పాటి రాజశేఖర్, దిగుమర్తి వీరబాబు, ఆకుమర్తి సూరిబాబు, పలివెల రాంబాబు, కటకం సుబ్బా రావు, పలివెల బాస్కరరావు, పలివెల రాంబాబు, కొమ్మర రామకృష్ణ పాల్గొన్నారు.

92 మందికి నేత్ర పరీక్షలు

ద్రాక్షారామ, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): వెంక టాయపాలెం పంచాయతీలో మంగళవారం కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరం లో 92 మందికి నేత్ర పరీక్షలు చేశారు. స ర్పంచ్ యల్లమిల్లి సతీష్‌కుమారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన శిబిరంలో 15 మందికి శస్త్ర చికిత్సలు అవసరంగా గుర్తించగా, 44 మందికి కళ్ల అద్దాలు అవసరంగా తేల్చా రు. కార్యక్రమంలో కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు, ఏపీఐడీసీ మాజీ డైరెక్టరు వాసం శెట్టి శ్రీనివాస కుమార్ తదితరులు పాల్గొ న్నారు. 104 వైద్య సిబ్బంది బీపీ షుగర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఏఎన్ఎం విజయ, హెల్త్ అసి స్టెంటు భవానీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.


నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

అగస్త్యేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి చర్యలు

రామచంద్రపురం(ద్రాక్షారామ), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): రామ చంద్రపురం పట్టణంలో అగస్త్యేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సుభాష్ అన్నారు. ఆలయంలో శివలింగం రక్షణ చర్యల నిమిత్తం దేవదాయ శాఖ ఉపస్థపతి జి.శ్రీనివాసాచార్యు లు మంగళవారం మంత్రి సమక్షంలో పరిశీలించారు. రక్షణ చర్యలపై ఆయనతో చర్చించారు. కార్తీకమాసంలోపు వాటిని పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. అదే విధంగా ఆలయంలో ప్రదక్షిణ చప్టా ఫ్లోరిం గ్‌పై దేవదాయశాఖ డీఈతో ఫోన్‌లో మాట్లాడారు. కార్యక్రమంలో వీవో లక్ష్మణ్ ఉన్నారు.


అగస్త్యేశ్వరస్వామి ఆలయం అభివృద్ధిపై చర్చిస్తున్న మంత్రి సుభాష్

బాలిక మృతిపై పోలీసులకు తండ్రి ఫిర్యాదు

ఆలమూరు, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): బాలిక ఆత్మహత్యపై తండ్రి పోలీసులకు మం గళవారం ఫిర్యాదు చేశారు. ఆలమూరు మం డలం మడికి శివారు చిలకలపాడు గ్రామానికి చెందిన చెక్కపల్లి వెన్నెల చెముడులంకలోని ఒక ప్రైవేట్ స్కూల్‌లో పదో తరగతి చదువు తోంది. ఇటీవల చదువు పేరుతో తన కుమార్తె ను ఇబ్బందులు పెట్టడంతో 18న ఇంట్లో ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్టు తండ్రి చెక్కపల్లి శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్కూల్ యాజమాన్యం ఇబ్బందుల పెట్టడం వల్లే తన కుమార్తె ఆత్మహత్య చేసు కున్నట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆలమూరు ఎస్ఐ ఎం.అశోక్ ఫిర్యాదును స్వీక రించి విచారణ చేపట్టారు.

నెక్లా సంస్థతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒప్పందం

మండపేట, అక్టోబరు 22,(ఆంధ్రజ్యోతి) మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోడ్ నెక్లా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని కళాశా ల ప్రిన్సిపాల్ డాక్టర్ కెటీటీవి శ్రీనివాస రావు తెలిపారు. మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో మంగళవారం ఆయన సంస్థ ప్రతి నిధు లతో కుదిరిన ఒప్పందం వివరాలను తెలి పారు. సంస్థతో కుదిరిన ఒప్పందం మేరకు కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఆర్ట్ అఫిషియో ఇంటెలిజెన్స్ మీద శిక్షణ ఇస్తార న్నారు. ఈ శిక్షణ అనంతరం డిగ్రీ పూర్తయిన తర్వాత ఉద్యోగావకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. కళాశాలలో విదార్థులకు ఈ కోర్సులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సమావే శంలో కోడ్ నెక్లా సంస్థ ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు

ట్రాక్టర్ ఢీకొని యువకుడి మృతి



రాయవరం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): పసల పూడిలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెం దాడు. పసలపూడికి చెందిన చిటికెన బాల సుబ్రహ్మణ్యం(22) వెల్డింగ్ పనులు చేస్తూ జీవిస్తు న్నాడు. మంగళవారం తెల్లవారుజామున రామచం ద్రపురం వెళ్లి ఇంటికి వస్తుండగా వెదురుపాక నుంచి పేడలోడుతో వెళుతున్న ట్రాక్టర్ పసలపూడి దేవి సెంటర్ వద్ద ఢీకొట్టడంతో తీవ్రంగా గాయప డ్డాడు. స్థానికులు రామ చంద్రపురం ఏరియా ఆసుప్రతికి తరలించగా మృతి చెందినట్లు వైద్యు లు ధ్రువీకరించారు. అతడు అవివాహితుడు అని తల్లి, సోదరుడు ఉన్నారని పోలీసులు తెలిపారు. తాతయ్య, అమ్మమ్మతో కలిసి ఉంటున్నాడని వారు తెలిపారు. ఎస్ఐ బుజ్జిబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


పెనికేరులో అంగన్‌వాడీ రికార్డులు పరిశీలిస్తున్న ఈవోపీఆర్డీ రాజు

అంగన్‌వాడీ కేంద్రాల్లో మెనూ సక్రమంగా అందించాలి

ఆలమూరు, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మెనూను సక్రమంగా అందించేలా చర్యలు చేపట్టాలని మండల ఈవోపీఆర్డీ ఎ.రాజు సూచించారు. పెనికేరు అంగన్‌వాడీ సెంటర్లను మంగళ వారం ఆయన తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య, స్టాక్ రిజిస్టర్ తదితర రికార్డులను పరిశీలించి పలు సూచ నలు చేశారు. గ్రామంలో ఆధార్ నమో దు కేంద్రాన్ని, మెడికల్ శిబిరాలను పరిశీలించారు.

రెవెన్యూ సదస్సులతో సమస్యలు పరిష్కారం



సభలో మాట్లాడుతున్న ఎంపీపీ నాగమణి

కె.గంగవరం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పంపన నాగమణి అన్నా రు. మంగళవారం యర్రపోతవరం లో జరిగిన రెవెన్యూ గ్రామసభలో ఆమె మాట్లాడారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ భూసర్వేలో వచ్చిన సమస్యలపై రైతులు ఫిర్యాదులు అందజేయాలని కోరారు. రైతుల ఫిర్యాదులు తీసుకుని నిర్ణీత సమ యంలో వాటిని పరిష్కరిస్తా మన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మురళీ, ఆర్ఐ వెంకట్రావు, సర్వేయర్ పావని, వీఆర్వో లంక శ్రీనివాస్, వైస్ ఎంపీపీ దూడల నాగేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ అరెస్టులో కుట్రకోణం
వైసీపీ నాయకుల ఆరోపణ

ఉప్పలగుప్తం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు పి నిపే విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ అరెస్టు వె నుక కుట్ర కోణం ఉందని ఆ పార్టీ రాష్ట్ర కార్యద ర్శి దంగేటి రాంబాబు ఆరోపించారు. ఉప్పలగు ప్తం అంబేడ్కర్ కమ్యూనిటీ హాలులో వైసీపీ మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి అధ్యక్షతన పార్టీ సమావేశం మంగళవారం జరిగింది. విశ్వరూప్ ఇమేజ్‌ను దెబ్బతీయాలనే లక్ష్యంతో హత్యకేసు లో శ్రీకాంత్‌ను ఇరికించారని సమావేశంలో నా యకులు వ్యాఖ్యానించారు. సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, చీకట్ల కిశో ర్, జిన్నూరి వెంకటేశ్వరరావు, ఎం.పుండరీకాక్షు డు, చిక్కం బాలసుబ్రహ్మణ్యం, కడిమి చిన్నవ రాజు తదితరులు పాల్గొన్నారు.